RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

తెలుగు దినపత్రిక

CITIZEN TIMES TELUGU DAILY

విలేకరులు కావలెను
సిటిజన్ టైమ్స్
CITIZEN TIMES TELUGU DAILY
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్రప్రదేశ్‌లో, తెలంగాణ అన్ని జిల్లాలలో ఉన్న
మండలాల వారీగా రిపోర్టర్‌లు, ఇంఛార్జ్‌లు కావలెను.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9966447776, 9100468696.

VOLUME : 15 ISSUE : 353 CHIEF EDITOR : KANCHERLA SANDEEP KUMAR VISAKHAPATNAM 12-7-2025 Pages 8 Rs: 2-00

సంపుటి : 15 సంచిక : 353 చీఫ్ ఎడిటర్ : కంచర్ల సందీప్ కుమార్ విశాఖపట్నం 12-7-2025 పేజీలు 8 రూ. 2.00

## వ్యాపారాలకేమో హిందీ కావాలి... మరి హిందీ నేర్చుకోవడానికి ఇబ్బంది ఏంటి?



న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఐటీ రంగంలో విజయం సాధించడానికి ఆంగ్లం ఎంత ముఖ్యమో, దేశంలో ఎక్కువ మంది మాట్లాడే హిందీని నేర్చుకోవడం వల్ల కూడా అంతే ప్రయోజనం ఉంటుందని ఆయన అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకల్లో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, దక్షిణ భారతీయ సినిమాలలో 31 శాతం హిందీ డబ్బింగ్ ద్వారానే ఆదాయం వస్తుందని గుర్తు


తరువాయి 2లో..

### ఎందరు పిల్లలుంటే అంత సంతోషమని

# ఆ సినిమాలో చూపించారు

## ప్రపంచ జనాభా దినోత్సవంపై అమరావతిలో సమ్మిట్

## హాజరైన సీఎం చంద్రబాబు -జనాభా పెరగాలని పిలుపు



అమరావతి, సిటిజన్ టైమ్స్

దేశానికి బలమైన ఆర్థికవనరు జనాభేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జనాభా పెరుగుదలకు త్వరలో మంచి పాలసీ తీసుకొస్తామని అన్నారు. రాష్ట్ర సచివాలయం వద్ద ప్రపంచ జనాభా దినోత్సవంపై మొదటి అమరావతి సమ్మిట్‌కు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని చెప్పిన గురజాడ అప్పారావు స్ఫూర్తితో ముందు కెళ్లాలని పిలుపునిచ్చారు. నాడు ఎన్టీఆర్ తాతమ్మ కల అనే సినిమా తీశారని, ఎందరు పిల్లలుంటే అంత సంతోషమని అందులో చూపించారని వివరించారు. పిల్లలను కనే వరం భగవంతుడు మహిళలకు ఇచ్చాడని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జనాభా నిర్వహణా విధానం ప్రతి కుటుంబం ముఖ్యం-మీ అభిప్రాయం మార్గదర్శనం అనే కాన్సెప్ట్‌తో రూపొందించిన సర్వేను సీఎం ప్రారంభించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు.

**ప్రత్యుత్పత్తి రేటు పెరగాలి**

ఒకప్పుడు జనాభా పెద్ద సమస్యగా ఉండేది. 2004కు ముందు సీఎంగా ఉన్నప్పుడు జనాభా నియంత్రణకు ప్రోత్సాహకాలు ఇచ్చాను. ఇద్దరు పిల్లల కంటే ఎక్కుమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని చేస్తూ చట్టాన్ని తెచ్చాను. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా చట్టం తీసుకురావాల్సిన అవసరం ఏర్పడింది. దేశం అంటే రాష్ట్రాలు, ప్రాంతాలు, పట్టణాలు, సరిహద్దులు, భూభాగాలు మాత్రమే కాదు, దేశం అంటే మనుషులు.

**మన బలం మానవ వనరులు..:** ఈ రోజు ప్రపంచంలో 10 నుంచి

తరువాయి 2లో..

## మోదీ అరుదైన ఘనత

### 17 దేశాల పార్లమెంట్లలో ప్రసంగం

### కాంగ్రెస్ ప్రధానులందరివి 17



న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్

ప్రధాని నరేంద్రమోదీ సరికొత్త మైలురాయిని చేరుకున్నారు. నమీబియా పార్లమెంటులో బుధవారం చేసిన ప్రసంగంతో కలిపితే 11 ఏళ్లలో 17 దేశాల పార్లమెంట్లను ఉద్దేశించి ఆయన మాట్లాడినట్లయింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాల తరఫున మొత్తం ప్రధానులందరూ కలిసి 17 పార్లమెంట్లలో ప్రసంగిస్తే ఒక్క మోదీ ఆ సంఖ్యను సమం చేశారు. దీనిపై భాజపా హర్షం వ్యక్తంచేసింది. వేరే దేశాలకు

తరువాయి 2లో..

## తిరుమలలో 40 ఏళ్లకు సరిపడా భద్రతా ప్రణాళికలు రూపొందించాలి

### ఎల్‌అండ్‌టీ ప్రతినిధులకు తితిదే ఈవో సూచన

తిరుమల, సిటిజన్ టైమ్స్

తిరుమల భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మరో 40 ఏళ్లకు సరిపడా భద్రతా ప్రణాళికలు రూపొందించాలని తితిదే ఈవో శ్యామలరావు చెప్పారు. తిరుమలలో భద్రతా ప్రణాళికలపై ఎల్‌అండ్‌టీ సంస్థ ప్రతినిధులతో

తరువాయి 2లో..






### డ్రైపోర్టు నుంచి మచిలీపట్నం పోర్టుకు నూతన రైలు మార్గం

### రవాణా ఆధారిత అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వ ఆలోచన

### ఏపీ ఉన్నతాధికారులతో సంప్రదింపులు

హైదరాబాద్, సిటిజన్ టైమ్స్

రవాణా ఆధారిత అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆలోచనలు చేస్తోంది. నూతన ఎక్స్‌ప్రెస్ హైవే, డ్రైపోర్టు-పోర్టు రైలు మార్గాల నిర్మాణంతో ఎగుమతులు, దిగుమతుల్ని సులభతరం చేయవచ్చని భావిస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ సమీపంలోని ఫోర్త్‌సిటీ నుంచి ఏపీలోని అమరావతికి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే.. అదేవిధంగా హైదరాబాద్ శివారులో నిర్మించాలని భావిస్తున్న డ్రైపోర్టు నుంచి మచిలీపట్నం పోర్టువరకు కొత్త రైలు మార్గానికి యోచిస్తోంది. ఇదే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రోడ్లు భవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఏపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆ రాష్ట్ర సీఎస్, ఆర్‌అండ్‌బీ స్పెషల్ సీఎస్‌లతో ఇటీవల చర్చించారు.

**ప్రస్తుత జాతీయ రహదారికి సమాంతరంగా**

ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్ర హోంశాఖ కొద్దివారాల క్రితం

తరువాయి 2లో..

## మూడు రాజధానులని జగన్ నిండా ముంచారు

### రెండో దశ భూ సేకరణను వ్యతిరేకిస్తున్నాం

### ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల

తుళ్లూరు, సిటిజన్ టైమ్స్

వైకాపా పాలనలో నాటి సీఎం జగన్ మూడు రాజధానులంటూ చివరకు ఒక్కటి కూడా కట్టకుండా, అమరావతి నిర్మాణాన్నీ ఆపేసి రాష్ట్రాన్ని నాశనం చేశారని ఏపీసీసీ

తరువాయి 2లో..






### నిందితుల ఆస్తుల జప్తునకు విజయవాడ కోర్టు అనుమతి

### రూ. 32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేయడానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వులు

### ప్రతివాదులకు ఆగస్ట్ 1వ తేదీలోగా నోటీసులు ఇవ్వాలని ఆదేశాలు

అమరావతి, సిటిజన్ టైమ్స్

ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న వారి ఆస్తులను జప్తు చేసేందుకు విజయవాడ కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రూ. 32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేయడానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతివాదులకు ఆగస్ట్ 1వ తేదీ లోపు నోటీసులు ఇవ్వాలని కేసు దర్యాప్తు చేస్తున్న అధికారికి న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. జప్తు చేయనున్న వాటిలో, గతంలో ఎన్నికల సమయంలో చిల్లకల్లు వద్ద పట్టుబడిన రూ. 8 కోట్ల నగదు కూడా ఉంది. అలాగే డిస్టిలరీలు, నిందితుల అనుమానాస్పద లావాదేవీలకు సంబంధించిన ఆస్తులు ఉన్నాయి.

# అక్కడ కేజీ చక్కెర రూ.7వేలు.. లీటర్ పెట్రోల్ రూ.2 వేలు

న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్

ఇజ్రాయెల్ చేస్తున్న భీకర యుద్ధంతో ఆర్థికంగా కుదేలైన గాజాలో పరిస్థితులు దారుణంగా మారినట్లు తెలుస్తోంది. ఆహారం, ఇంధనం, ఔషధాల కొరత ఎదుర్కొంటున్న పాలస్తీనియన్లకు కరెన్సీ కష్టాలు తీవ్రమయ్యాయి. యుద్ధం నేపథ్యంలో అక్కడి బ్యాంకులు, ఏటీఎంలు పనిచేయకుండా పోవడంతో తాజా పరిస్థితి తలెత్తింది. రోజువారీ ఖర్చులకు అవసరమైన నగదు కోసం మధ్యవర్తులను ఆశ్రయించాల్సి వస్తోంది. గతంలో ఐదు శాతం కమీషన్ తీసుకున్న దళారులు ఇప్పుడు 40 శాతానికి పెంచేశారని, దీంతో నిత్యవసరాలు కొనేందుకు ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందని పాలస్తీనా వాసులు వాపోతున్నారు.



సాధారణంగా గాజా వాసులు చాలా లావాదేవీలకు ఇజ్రాయెల్ కరెన్సీ షెకెల్‌ను ఉపయోగిస్తారు. అయితే, యుద్ధం నేపథ్యంలో పాలస్తీనియన్లకు నగదు సరఫరాను టెల్ అవీవ్ నిలిపి వేసింది. ఇలా ఓవైపు కొత్త కరెన్సీ నిలిచిపోగా.. చిరిగిపోయిన, పాడైన నోట్లను వ్యాపారులు అనుమతించకపోవడం స్థానికులకు మరింత ఇబ్బందిగా మారింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, భారీ నిరుద్యోగిత, పొదుపు చేసుకున్న డబ్బు కూడా ఖర్చు కావడం వంటివి ఆయా కుటుంబాలపై మరింత భారాన్ని మోపుతున్నాయి.

**నగదు కొరత ఎందుకు..?..:** హమాస్ ఆయుధాల కొనుగోలు సామర్థ్యాన్ని తగ్గించడంలో భాగంగా ఇజ్రాయెల్

తరువాయి 2లో..

## భారత్‌కు నష్టం కలిగిందనే ఒక్క ఆధారం చూపండి..



### అజిత్ డోభాల్ సవాల్

న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్

'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం

తరువాయి 2లో..

## వందలాది మంది దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లకు ట్రంప్ ప్రభుత్వం షాక్!

**తొలగించేందుకు అమెరికా సిద్ధం**

**తొలగింపు జాబితాలో 1107 మంది సివిల్ సర్వెంట్లు, 246 మంది దౌత్యవేత్తలు**

**లేఆఫ్ నోటీసులు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడి**

న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్

డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం వందల సంఖ్యలో ఉన్నతాధికారులను తొలగించేందుకు సిద్ధమైనట్లు

తరువాయి 2లో..



## ఎడిటోరియల్

### జనసేన స్లో పాయిజన్ తీసుకుంటుందా?

అది 2008 ఆగస్టు 26... తిరుపతి వేదికగా లక్షల మంది అభిమానుల సమక్షంలో, కోట్ల మంది టీవీల ముందు వీక్షిస్తుండగా.. "మెగా"స్టార్ చిరంజీవి 'ప్రజారాజ్యం' పార్టీ పేరు, అజెండాను ప్రకటించారు. లక్షల మంది మద్దతుగా నిలిచారు. అప్పుడున్న రాజకీయ సమీకరణాలు, వైఎస్సార్ వైభవం ఉన్నప్పటికీ ప్రజారాజ్యం ఫస్ట్ టైం ఎన్నికల్లో పోటీ చేసి ఉన్నంతలో మంచి పెర్ఫార్మెన్స్ ఇచ్చింది! ఆ ఎన్నికల్లో వైఎస్సార్ నేతృత్వంలోని కాంగ్రెస్ కు 156 సీట్లు, టీడీపీకి 92, ప్రజారాజ్యం పార్టీకి 18, టీఆరెస్ కు 10 సీట్లు వచ్చాయి. మిగిలిన పార్టీల సంగతి పక్కనపెడితే... ప్రజారాజ్యం తొలిసారి ఎన్నికల్లో పోటీ చేసి 18 సీట్లు సాధించడం పక్క రాష్ట్రంలోని స్టార్ తో పోల్చుకుంటే చిన్న విషయం కాదనే కామెంట్లు అప్పట్లో వినిపించాయి! అప్పట్లో యువరాజ్యం ఉంది! ప్రజారాజ్యం గెలుచుకున్న స్థానాల్లో, ఏపీలో ప్రధానంగా.. భీమిలి, గాజువాక, అనకాపల్లి, పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ రూరల్, విజయవాడ ఈస్ట్, విజయవాడ వెస్ట్, నెల్లూరు సిటీ వంటి కీలక స్థానాలున్నాయి. అయినప్పటికీ నాటి రాజకీయ పరిస్థితుల్లో, అధినేతకున్న ఆలోచనలో.. కారణాలేవైనా 2011 ఫిబ్రవరి 6న ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్ లో కలిపేస్తున్నామని చిరంజీవి ప్రకటించారు! దీంతో... అతి తక్కువ సమయంలో తిరుపతిలో ఉదయించిన సూర్యుడు, హస్తినలో అస్తమించాడనే కామెంట్లు వినిపించాయి. అయితే ఆ బాధ నుంచి వీలైనంత తొందరలోనే తేరుకున్నవారు కొందరైతే.. ఇప్పటికీ తేరుకోనివారు కూడా ఉన్నారని అంటున్నారు! ఏది ఎమైనా... నాన్చకుండా, నాయకులను, కార్యకర్తలను ఏమార్చకుండా.. కుండబద్దలు కొట్టేశారు చిరంజీవి! కట్ చేస్తే... 2014 మార్చి 14న జనసేన పార్టీని స్థాపిస్తున్నట్లుగా "పవర్"స్టార్ పవన్ కల్యాణ్ ప్రకటించారు. విద్య, వైద్యం మెరుగుపరచడం.. చట్టాల అమలులో అందరికీ సమన్యాయం.. ప్రజాధనం వ్యయానికి కాపలా.. డబ్బుకు అమ్ముడు పోని సామాజమే లక్ష్యం అంటూ ఆయన ఆవిర్భావ సభలో ప్రసంగించారు! 2019 ఎన్నికల్లో పోటీ చేశారు. పవన్ రెండు చోట్లా ఓడిపోయారు! అయినప్పటికీ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా పోరాట పఠిమ చూపారు. వారాహి వాహనంపై ప్రచారం చేశారు. బీజేపీ, టీడీపీ కూటమిలో చేరారు. సూపర్ విక్టరీ సాధించారు. అధికారంలోకి వచ్చారు. ఉప ముఖ్యమంత్రి, మంత్రిగా ఉన్నారు. తనదైన పాలన అందిస్తూ, సమస్యలపై స్పందిస్తూ, మరోకాడిన సినిమాల బాధ్యతలు చూసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. అంతవరకూ బాగానే ఉంది కానీ... 2019 - 24 మధ్య అధికారంలో ఉన్న పార్టీ అధినేత చేసిన తప్పే పవన్ చేస్తున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైందని తెలుస్తోంది! దానికి ప్రధాన కారణం... అటు పార్టీని, ఇటు కార్యకర్తలను నిర్లక్ష్యం చేస్తున్నారని అంటున్నారు. ప్రధానంగా పార్టీ పునాదులు బలపరిచే పనులు పూర్తిగా విస్మరించారని చెబుతున్నారు! తనకు కూటమిలో మనుగడే ముఖ్యంగా పవన్ తీరు ఉంటుందని.. పార్టీని గ్రౌండ్ లెవెల్ లో బలపరుచుకునే ఆలోచన ఆయన చేయడం లేదనే చర్చ ప్రధానంగా ఆయనకు అత్యధిక బలమున్నట్లు చెప్పే ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో మొదలైందని చెబుతున్నారు. అందుకు ఇటీవల కాలంలో తెరపైకి వచ్చిన పలు ఉదాహరణలు గుర్తుకు తెస్తున్నారు! ఇందులో భాగంగా... తనకు రాజకీయంగా బ్రేక్ ఇచ్చిన పిఠాపురంలో పవన్ మార్కు అభివృద్ధి కనిపించలేదనే కామెంట్లు అప్పుడే మొదలయ్యాయని అంటున్నారు! ఎస్.వి.ఎస్.ఎన్. వర్మను అడిగితే ఈ విషయంపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు! పిఠాపురం పవన్ నుంచి చాలా ఆశిస్తుందని గుర్తుచేస్తున్నారు! పిఠాపురాన్ని నిలుపుకోవాలని చెబుతున్నారు!. ఇక.. తాజాగా జనసేన పార్టీ అధిష్టానం నుంచి కార్యకర్త వరకూ పొత్తు ధర్మాన్ని పాటిస్తుంటే.. టీడీపీలో అది ఎక్కడా కనిపించడం లేదని ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు విమర్శించారు. ఈ విషయంలో కూటమి పెద్దలుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకోవాలని కోరారు. పరిస్థితి ఇలాగే ఉంటే రానున్న పంచాయతీ ఎన్నికల్లో ఫలితాలు తేడా కొట్టేస్తాయని చెప్పారు. ఇది టీవీ రామారావు ఆవేదన అవ్వొచ్చు, వాస్తవం అవ్వొచ్చు, మరో కోణంలో చూస్తే అవాస్తవం అవ్వొచ్చు, స్థానిక పరిస్థితుల దృష్ట్యా ఆందోళన కూడా అయ్యి ఉండోచ్చు! అది ఆయన రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అయ్యి ఉండోచ్చు.. పార్టీ ఫ్యూచర్ గురించి అయినా అయ్యుండొచ్చు. టీవీ రామారావుకి ఏమి పోతుంది?... జనసేన కాకపోతే మరో పార్టీ!! మరి పవన్ కల్యాణ్ పరిస్థితి అది కాదు కదా! ఆయన పార్టీ అధినేత. తన ఒక్కడి భుజాలపై, కార్యకర్తలను, అభిమానులను కలుపుకుంటూ నిలుపుకున్న పార్టీ. దాని మేలు కోరి ఓ సీనియర్ నేత చెబితే.. వెంటనే ఆయనను సస్పెండ్ చేయడం వల్ల.. అటు నేతలకు, ఇటు కార్యకర్తలకు.. మధ్యలో రాజకీయ ప్రత్యర్థులకు, ప్రజలకు ఎలాంటి సంకేతాలు వెళ్తాయనేది డిప్యూటీ సీఎంకి అర్థం కాకపోతే ఎలా? ఇప్పుడు ఈ చర్చే అటు జనసేన శ్రేణుల్లోనూ, ఇతర పార్టీల్లోనూ, రాజకీయ విశ్లేషకుల్లోనూ వినిపిస్తుందని అంటున్నారు! దీనివల్ల పార్టీ పునాదులు పాడైపోతాయనే విషయం మరిచిపోకూడదని అంటున్నారు! 2019-24 మధ్య వైసీపీ కార్యకర్తలు, పలువురు నేతలు గురైన అసౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్లాలని సూచిస్తున్నారు! కానిపక్షంలో.. ఇబ్బందులు తప్పవని అంటున్నారు!. నేడు బీజేపీ ఎంతో విలువ ఇస్తుందంటే... దానికి కారణం జనసేనకు పార్టీకి గ్రౌండ్ లెవెల్ లో ఉన్న కార్యకర్తలే అని పవన్ గుర్తించాలని.. ఒక్కసారి ఆ నెంబర్ తగ్గితే మోడీ అపాయింట్మెంట్ వరకూ వద్దు, హస్తినలో చోటా నాయకులు సైతం కనీసం ఫోన్ కూడా ఎత్తరనే విషయం.. చాలా మంది నాయకుల చరిత్రను చూసి తెలుసుకోవాలని పలువురు గుర్తుచేస్తున్నారు!.

## వందలాది మంది దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లకు ట్రంప్ ప్రభుత్వం షాక్!

తెలుస్తోంది. ఈ తొలగింపు జాబితాలో 1,107 మంది సివిల్ సర్వెంట్లు, స్థానికంగా పనిచేస్తున్న 246 మంది దౌత్యవేత్తలు ఉన్నారని సమాచారం. సంబంధిత వర్గాల సమాచారం మేరకు, వీరికి లేఆఫ్ నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభమైంది. నోటీసులు అందుకున్న దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లు 120 రోజుల పాటు సెలవుల్లో ఉంటారని, ఆ తర్వాత వారిని అధికారికంగా ఉద్యోగం నుంచి తొలగించనున్నట్లు తెలుస్తోంది. అయితే, వీరిలో ఎక్కువ మందికి 60 రోజుల సమయం మాత్రమే ఇచ్చినట్లు సమాచారం. శాఖల పునర్వ్యవస్థీకరణలో భాగంగా దౌత్య ప్రాధాన్యతలపై దృష్టి సారించామని తాజా నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రుబియోతో పాటు వారి మిత్రపక్షాలు ఈ నిర్ణయాన్ని సమర్థిస్తున్నాయి. అయితే, ప్రస్తుత మరియు మాజీ దౌత్యవేత్తలు మాత్రం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ చర్యల వలన విదేశాల్లో ఇప్పటికే ఉన్న ముప్పుతో పాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం బలహీనపడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాల కోతలను నిలిపివేయాలని కోరుతూ అమెరికన్ ఫారెన్ సర్వీసెస్ అసోసియేషన్ గత నెలలోనే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విదేశీ సేవలు అందించే ఈ విభాగానికి అంతరాయం కలిగించడం జాతీయ ప్రయోజనాలను ప్రమాదంలో పడేస్తుందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్లపై దీని ప్రభావం పడుతుందని సంస్థ అధ్యక్షుడు టామ్ ఆందోళన వ్యక్తం చేశారు.

## ఫోర్త్‌సిటీ - అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే

నిర్వహించిన సమావేశంలో అమరావతి–హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని కేంద్ర ఉపరితల రవాణాశాఖకు సూచించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన ప్రాధాన్యం సంతరించుకుంది. హైదరాబాద్–విజయవాడ మధ్య ప్రస్తుతం 65వ నంబరు జాతీయ రహదారి ఉంది. గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే హైదరాబాద్ నుంచి కాకుండా.. హైదరాబాద్‌కు ఫ్యూచర్‌సిటీగా అభివృద్ధి చేసే ఫోర్త్‌సిటీ నుంచి ఉంటే బాగుంటుందని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో తమ ఆలోచనను ఏపీ ప్రభుత్వంతో పంచుకుంది. 'అమరావతి–ఫోర్త్‌సిటీని కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే వస్తే.. విజయవాడ–హైదరాబాద్ ప్రస్తుత జాతీయ రహదారికి అది సమాంతర రోడ్డు అవుతుంది. ప్రస్తుత జాతీయ రహదారికి అటూఇటుగా 10 కి.మీ. దూరంలో దీన్ని నిర్మిస్తే ప్రత్యేక బెల్ట్‌లా తయారవుతుంది. మధ్యలో ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఎక్కువ ఉంటుంది' అని తెలంగాణ ఉన్నతాధికారులు, ఏపీ ఉన్నతాధికారులకు వివరించినట్లు సమాచారం. ఏపీ స్పందనకు రాష్ట్ర ప్రభుత్వం చూస్తోంది. దాన్ని బట్టి ఎక్స్‌ప్రెస్ హైవే ఎలైన్‌మెంట్‌పై స్పష్టత వస్తుంది.

**హైవే, రైలు మార్గం పక్కపక్కనే!**

రాష్ట్రంలో తీరప్రాంతం లేకపోవడంతో నౌకాశ్రయాలు లేవు. బియ్యం, సిమెంటు, చమురు, ఎరువుల ఎగుమతులు, దిగుమతులకు వ్యయప్రయాసలు ఎదురవుతున్నాయి. దీంతో అమరావతి నుంచి వచ్చే ఎక్స్‌ప్రెస్ హైవేకు హైదరాబాద్ శివారులో ఏర్పాటుచేసే జంక్షన్ వద్ద డ్రైపోర్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఆ డ్రైపోర్టు నుంచి మచిలీపట్నం నౌకాశ్రయం వరకు కొత్త రైలు మార్గం నిర్మించేలా కసరత్తు చేస్తోంది. నౌకాశ్రయం తరహాలో డ్రైపోర్టులో కంటెయినర్ యార్డులు, కార్గో నిర్వహణ వంటి కార్యకలాపాలు సాగుతాయి. కొత్త ఎక్స్‌ప్రెస్ హైవేకి సమీపం నుంచి డ్రైపోర్టు–మచిలీపట్నం నూతన రైలు మార్గం ఉండేలా తెలంగాణ ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

### ఎందరు పిల్లలుంటే అంత సంతోషమని
## ఆ సినిమాలో చూపించారు

24 ఏళ్ల వయసు ఉన్నవారు 1.8 బిలియన్లు ఉన్నారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారు. కానీ జనాభా ఉన్న దేశాలవైపే అగ్రరాజ్యాలు చూడాల్సి వస్తోంది. జనాభా ఎప్పటికీ భారం కాదు...అదే మనకు తిరుగులేని ఆస్తి. ఎక్కువ జనాభా ఉన్న మన దేశంలో అభివృద్ధి సాధ్యమా అనే పరిస్థితి నుంచి ఆ జనాభానే మనకు అడ్వాంటేజ్‌గా మారింది. 140 కోట్ల జనాభా కలిగి ఉన్న మన దేశం చైనాను కూడా వెనక్కు నెట్టింది.

**యువశక్తి తగ్గి... వృద్ధులు పెరుగుతున్నారు**

ఏ దేశంలోనైతే వయోజన సమస్య వస్తుందో అక్కడ వృద్ధిరేట్ నిలిచిపోతుంది. భవిష్యత్‌లోనూ సమస్యలు వస్తాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో సంతానోత్పత్తి రేట్ పడిపోతోంది. అమెరికాలో 1.62 శాతం, యూకేలో 1.54 శాతం, హంగేరిలో 1.50 శాతం, ఫ్రాన్స్‌లో 1.49 శాతం, రష్యాలో 1.47 శాతం, జర్మనీలో 1.46 శాతం, కెనడాలో 1.33 శాతం, జపాన్‌లో 1.23 శాతం, చైనాలో 1.02 శాతం, సింగపూర్‌లో 0.96 శాతం ఉంది. సంపన్న దేశాల్లో తక్కువ జననాల రేటు కన్పిస్తోంది.

**పిల్లలను కనేవారికి విదేశాల్లో ప్రోత్సాహకాలు**

జపాన్‌లో పిల్లలు స్కూలుకు వెళ్లే వరకు చైల్డ్ కేర్ సేవలను అందించడంతో పాటు పిల్లల చదువుకు ఆర్థిక సాయం లేదా ఉచిత విద్యను అందిస్తున్నారు. ఎక్కువమంది పిల్లలుంటే ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయంతో పాటు తక్కువ రెంట్‌తో ఇల్లు అద్దెకు ఇస్తున్నారు. దక్షిణ కొరియా దేశంలో నెలవారీగా ప్రత్యక్ష నగదు బహుమతులు అందించడంతోపాటు వివాహం, కాన్పులకు, ఐవీఎఫ్ గర్భధారణకు సాయం చేస్తున్నారు. సింగపూర్ దేశంలో బేబీ బోనస్ స్కీమ్ కింద పుట్టిన ప్రతి శిశువు కోసం కొంత నగదు అందిస్తున్నారు. మ్యాచ్ సేవింగ్స్ కింద ప్రభుత్వ సొమ్మును జోడించి పిల్లల ఖాతాల్లో వేస్తున్నారు. రష్యాలో రెండవ బిడ్డను కంటే ఫ్రీ హెల్త్‌కేర్ కింద గర్భిణీలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. హంగేరీలో నలుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న వారికి జీవితాంతం ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇస్తున్నారు. చైనాలో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే రూ.12 లక్షలు ఆర్థిక సాయం చేస్తున్నారు.

**ఖర్చులు పెరుగుతున్నాయని పిల్లల్ని కనడం లేదు**

జనాభా తగ్గిపోతే వృద్ధి రేటు పడిపోతుందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా పెరుగుదలపై సమావేశంలో పోల్ నిర్వహిస్తే ఇద్దరు పిల్లలుండాలని 67.41 శాతం మంది, ఒకరే ఉండాలని 12.34 శాతం మంది, ముగ్గురు పిల్లలుండాలని 19.88 శాతం మంది అభిప్రాయపడ్డారని వివరించారు. పిల్లలను కనడానికి యువత ఆస్తకి చూపడం లేదని, చాలా మంది భార్యాభర్తలు పిల్లలను వద్దనుకునే పరిస్థితికి వచ్చారని అన్నారు. ఖర్చులు పెరుగుతాయని పిల్నల్లి కనడానికి ఇష్టపడటం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

**ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్నాయి**

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి... రానురాను అవి కనుమరుగవుతున్నాయి. గత కొన్నేళ్ల వరకు ఇంట్లో ప్రతి ఒక్కరికీ 5 కేజీల చొప్పున బియ్యం ఇచ్చేవాళ్లం. ఐదుగురు ఉంటే 25 కేజీలు ఇచ్చేవాళ్లం. అంతకంటే ఎక్కువమంది ఉంటే బియ్యం ఇచ్చేవాళ్లం కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఒక కుటుంబంలో పది మంది ఉన్నా 50 కేజీల కంటే ఎక్కువ ఇచ్చేదానిపై ఆలోచిస్తున్నాం. దక్షిణ భారత దేశంలో జనాభా తగ్గిపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. భవిష్యత్‌లో పార్లమెంటు సీట్లు పెరుగుతాయి.. కానీ దక్షిణ భారత దేశంలోని రాష్ట్రాలకు సీట్లు తగ్గిపోతాయని కొందరు ఆందోళన చెందుతున్నారు... అని చంద్రబాబు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్ర దేవ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మైనా మహిళా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సుహానీ జలోటా, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ ఎమ్.ప్రకాశమ్మ, ప్రొఫెసర్ సంజయ్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అక్కడ కేజీ చక్కెర రూ.7వేలు..
## లీటర్ పెట్రోల్ రూ.2 వేలు

గాజాలోకి నగదును నిలిపివేసినట్లు సమాచారం. ఇదే సమయంలో స్థానికంగా ఉండే సంపన్న కుటుంబాలు బ్యాంకుల నుంచి డబ్బులు ఉపసంహరించుకొని దేశం విడిచి వెళ్లిపోయారనే వాదన ఉంది. విదేశీ వ్యాపారులు కూడా వస్తువుల విక్రయాలకు నగదునే డిమాండ్ చేస్తుండటం కొరతకు కారణాలని నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుంటున్న బ్రోకర్లు షెకెల్స్‌ను డాలర్‌లోకి మార్చేందుకు భారీగా కమీషన్ తీసుకుంటున్నారు. ప్రారంభంలో ఐదు శాతం తీసుకోగా.. ఇప్పుడు 40 శాతానికి పెంచేశారని స్థానికులు వాపోతున్నారు. నిత్యావసరాలు కొనేందుకు భారీగా చెల్లించాల్సి వస్తోందన్నారు.

**కేజీ చక్కెర రూ.7వేలు..**

"రవాణాతోపాటు కూరగాయలు, ఆహారం, నీరు, ఔషధాలు.. ఇలా ఏది కొనాలన్నా నగదు అవసరం. దీని కోసం అన్నీ అమ్ముకోవాల్సి వస్తోంది. పిండి, ఆహారపదార్థాలు కొనేందుకు నా బంగారాన్నే అమ్మేశా" అని షాహిద్ అజ్జూర్ అనే మెడికల్ షాప్ యజమాని వాపోయారు. యుద్ధంతో తన వ్యాపారమంతా నాశనమైందన్న ఆయన.. ప్రస్తుతం కుటుంబ పోషణకు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. గతంలో రెండు రోజులకు నాలుగు డాలర్లు ఖర్చు అయితే, ఇప్పుడది 12 డాలర్లకు పెరిగిందన్నారు. చక్కెర ధర భారీగా పెరిగిపోయిందని, యుద్ధానికి ముందు కిలో ధర 2 డాలర్లుగా ఉండగా ఇప్పుడది 80–100 డాలర్లు పలుకుతోందని మరో స్థానికుడు పేర్కొన్నాడు. లీటరు పెట్రోల్ 25 డాలర్లుగా ఉందని చెప్పాడు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం.. 2024 చివరలో గాజాలో 80 శాతం మంది నిరుద్యోగులే ఉండగా.. ఇప్పుడది మరింత ఎక్కువైంది. గతేడాది అక్కడ ద్రవ్యోల్బణం 230 శాతం పెరిగింది. అయితే, ఈ ఏడాది జనవరిలో కాల్పుల విరమణతో అది స్వల్పంగా తగ్గినప్పటికీ.. ఒప్పందం నుంచి ఇజ్రాయెల్ వైదొలగడంతో మళ్లీ భారీగా పెరిగింది. మరోవైపు నగదు సంక్షోభం నుంచి బయటపడేందుకు చర్యలు చేపట్టిన పాలస్తీనా వాణిజ్య విభాగం.. గతేడాది డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. అయితే, అది కొంత మందికే చేరువైనట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

## భారత్‌కు నష్టం కలిగిందనే
## ఒక్క ఆధారం చూపండి..

కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు. చైన్నైలోని ఓ కార్యక్రమానికి హాజరైన డోభాల్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని అన్నారు. సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను డోభాల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ అది చేసింది.. ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే అత్యంత కచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు. పాకిస్థాన్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని డోభాల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్–30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయన్నారు. పాకిస్థాన్ సైన్యం ఢిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్–11 బాలిస్టిక్ క్షిపణులను భారత బలగాలు... గగనతల రక్షణ వ్యవస్థ ఎస్–400తో మధ్యలోనే సమర్థమంతంగా పేల్చివేశాయని తెలిపారు.

## మొదటి పేజీ తరువాయి

## తిరుమలలో 40 ఏళ్లకు సరిపడా భద్రతా ప్రణాళికలు రూపొందించాలి

శుక్రవారం ఆయన స్థానిక అన్నమయ్య భవనంలో సమావేశం నిర్వహించారు. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అత్యాధునిక భద్రతా సదుపాయాలపై సంస్థ ప్రతినిధులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలిపిరి తనిఖీ కేంద్రం ఆధునికీకరణ, అధిక సామర్థ్యం కలిగిన స్కానర్లు, త్వరితగతిన తనిఖీల పూర్తికి తీసుకోవాల్సిన చర్యలు, పార్కింగ్ మేనేజ్‌మెంట్, ట్రాఫిక్ కంట్రోల్, కామన్ అలారం మేనేజ్‌మెంట్ సిస్టం, ఆటోమెటిక్ ట్రాఫిక్ కంట్రోల్, క్లారిఫికేషన్, కమాండ్ కంట్రోల్ వ్యవస్థ వంటి అంశాలను ఈవోకు వివరించారు. అనంతరం ఈవో మాట్లాడుతూ.. "భక్తుల రద్దీ అధికంగా ఉండే రోజుల్లో తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. దీర్ఘకాలిక, స్వల్పకాలిక ప్రణాళికలు రూపొందించాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఈవో వెంకయ్యచౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ, సీఈ సత్యనారాయణ, ఎల్అండ్‌టీ ప్రతినిధుల బృందం తదితరులు పాల్గొన్నారు.

'శ్రీవారి సేవ' సూపర్‌వైజర్ల శిక్షణకు కార్యాచరణ

తితిదే త్వరలో ప్రారంభించనున్న ప్రొఫెషనల్ శ్రీవారి సేవ, ఎన్ఆర్ఐ సేవ, గ్రూప్ సూపర్‌వైజర్ల సేవల కార్యాచరణ పురోగతిపై ఈవో శ్యామలరావు అధికారులతో సమీక్షించారు. 'ఐఐఎం–అహ్మదాబాద్ బృందంతో గ్రూప్ సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించాలి. సీఎం ఆదేశాల మేరకు శ్రీవారి స్వచ్ఛంద సేవను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి. ఎన్ఆర్ఐ సేవ, ప్రొఫెషనల్ సేవలను త్వరితగతిన ప్రారంభించాలి. ఎన్ఆర్ఐ సేవలను విస్తరించేందుకు ఏపీఎన్ఆర్‌టీ సంస్థతో సంప్రదింపులు చేయాలి" అని సూచించారు. సమావేశంలో అదనపు ఈవో వెంకయ్యచౌదరి, ఐటీ జీఎం శేషారెడ్డి, సీపీఆర్వో రవి తదితరులు పాల్గొన్నారు.

## మోదీ అరుదైన ఘనత

వెళ్లడం తప్పిస్తే దేశంలోని సమస్యలను పట్టించుకునే తీరిక మోదీకి ఎక్కడుందని కాంగ్రెస్ ఎద్దేవా చేసింది. ఐదు దేశాల పర్యటన సందర్భంగా ఘనా, ట్రినిడాడ్–టొబాగో, నమీబియా పార్లమెంట్లలో మోదీ ప్రసంగించడంతోపాటు పురస్కారాలు అందుకున్న విషయం తెలిసిందే. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు విదేశీ పార్లమెంట్లలో ఏడుసార్లు ప్రసంగించారు. ఇందిరాగాంధీ నాలుగుసార్లు, నెహ్రూ మూడుసార్లు, రాజీవ్ గాంధీ రెండుసార్లు, పీవీ నరసింహారావు ఒకసారి ప్రసంగించారు. మోదీ అమెరికా పార్లమెంటులో రెండుసార్లు మాట్లాడారు. విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించడం ద్వారా మోదీ నాయకత్వానికి ప్రపంచస్థాయిలో గౌరవం దక్కుతోందని భాజపా ట్వీట్ చేసింది. ఆయన నాయకత్వంలో దేశ ప్రయోజనాలు పదిలమనే నమ్మకం ప్రజలకు ఉందని పార్టీ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది విలేకరుల సమావేశంలో చెప్పారు. సైనిక, దౌత్య, వాణిజ్య ప్రయోజనాలను ఆయన కాపాడతారన్నారు.

## మూడు రాజధానులని జగన్ నిండా ముంచారు

అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. అమరావతిలో రాజధానికి శంకుస్థాపన జరిగిన ప్రాంతాన్ని శుక్రవారం ఆమె పరిశీలించి మీడియాతో మాట్లాడారు. విభజన చట్టప్రకారం అమరావతిని నిర్మించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని, కానీ కేవలం రూ.10 వేల కోట్లు ఇచ్చి చేతులు దులిపేసుకుందని విమర్శించారు. రూ.లక్ష కోట్లయినా కేంద్రమే ఇవ్వాలని డిమాండ్‌చేశారు. 'ఇటీవల ప్రధాని మోదీ వచ్చినా చేసిందేమీ లేదు. ప్రత్యేక హోదా, పోలవరం, నూతన రాజధాని వంటి విభజన హామీలేవీ అమలు కాలేదు. రెండోదశ భూ సమీకరణను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుంది. రాజధాని నిర్మాణానికి 25 వేల నుంచి 33 వేల ఎకరాలను ప్రభుత్వం సమీకరించింది. ప్రభుత్వ భూములతో కలిపి మొత్తం 50 వేల ఎకరాల్లో సింగపుర్‌ను తలపించేలా అమరావతిని కడతామని గొప్పలకు పోయింది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంద'ని షర్మిల విమర్శించారు.

## వ్యాపారాలకేమో హిందీ కావాలి... మరి హిందీ నేర్చుకోవడానికి ఇబ్బంది ఏంటి?

చేశారు. వ్యాపారానికి హిందీ అవసరమైనప్పుడు, నేర్చుకోవడానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. తన సినిమాలో "ఏ మేరా జహా" అనే హిందీ పాట పెట్టడానికి గల కారణాన్ని వివరిస్తూ, మాతృభాష తెలుగు అయినప్పటికీ, హిందీ దేశ భాష అని చెప్పడానికే అలా చేశానని తెలిపారు. హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదని, మరింత బలపడటమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మరో భాషను అంగీకరించడం ఓటమి కాదని, కలిసి ప్రయాణించడమని ఆయన ఉద్ఘాటించారు. విద్య, వైద్యం, వ్యాపారం, ఉపాధి వంటి రంగాలలో భాషా అవధులు చెరిగిపోతున్న ఈ సమయంలో హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం వంటి మాతృభాషల పట్ల గౌరవం ఉండాలని చెబుతూనే, హిందీని పెద్దమ్మ భాషగా అభివర్ణించారు. ఇంట్లో మాట్లాడుకోవడానికి మాతృభాష ఉండగా, దేశ సరిహద్దులు దాటితే హిందీ రాజ్య భాషగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం విడిపోవడానికి కారణాలు వెతుకుతుంటే, భారతదేశం మాత్రం ఒకే భాషతో ఏకం కావాలని చూస్తోందని, అది హిందీతో సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఒక బెంగాలీ గీతం జాతీయ గీతమైందని, ఒక పంజాబీ దేశం కోసం పోరాడారని, రాజస్థాన్‌కు చెందిన రాణప్రతాప్ శౌర్యానికి చిహ్నంగా నిలిచారని, తమిళనాడుకు చెందిన అబ్దుల్ కలాం మిస్సైల్ మ్యాన్ అయ్యారని, మద్రాస్ ప్రెసిడెన్సీకి చెందిన వ్యక్తి రూపొందించిన మువ్వన్నెల జెండా దేశానికి తిరంగా అయిందని ఆయన గుర్తు చేశారు. ప్రతి భాషా జీవ భాష, మాతృ భాష అయినప్పటికీ, రాజ్య భాష మాత్రం హిందీయేనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# దివాంజి కాలువ నీటిని విడుదల చేసిన రవి రాజు



**సిటిజెన్ టైమ్స్,ఆనందపురం, జూలై 11:**
పాం[ద్రంగి, గొట్టిపల్లి, తాటితూరు గ్రామ పంచాయతీ లకు సంబందించిన చిరుతచెరువు , తాటితూరు చెరువు పంటపొలాలుకు సాగునీరు పారే దివాంజి కాలువ కు గత ఐదు సంవత్సరాలనుండి పూడిక తీయలేదు. దీనిపై స్పందించి పూడిక తీయుటకు భీమిలి శాసనసభ్యులు గంటాశ్రీ నివాసరావు చొరవ తో ఏడు లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేయడం తో నేడు పూడిక తీయడం జరిగింది. ఈరోజు దివాంజి కాలువ కు గోస్తని నది మద్ది ఆనకట్టు వద్ద నీటిని దివాంజి కాలువ అధ్యక్షులు రాజసాగి రవి కుమార్ రాజు నీటిని విడుదల చేశారు.ఈకార్యక్రమంలో దివాంజి కాలువ డైరెక్టర్ లు పిన్నింటిరమణ ,కర్రోతు వెంకట రమణ,కన్నయ్య గొట్టిపల్లి మాజీ సర్పంచ్ కోరాడ వెంకటనరసింహ నాయుడు,కూటమి నాయుకులు మహంతి అప్పలరమణ( శ్రీనివాసరావు )పిన్నింటి వెంకటరావు మాజీ కాటమయ్య చెరువు అధ్యక్షులు పల్లంటి పాపారావు మత్స సోమేశ్వరరావు, టి. కృష్ణారావు బి శ్రీనివాసరావు పి కృష్ణ జి అప్పలనారాయణ రైతులు పాల్గొన్నారు. సకాలంలో పూడిక తీసినందుకు ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించిన పెందుర్తి ఎమ్మెల్యే



**పెందుర్తి, సిటిజన్ టైమ్స్, జూలై 11**
జీవీఎంసీ 88 వ వార్డు లో 3 కోట్ల 30 లక్షల రూపాయల తో ఇందిరా నగర్, కొత్తూరు బీసీ కాలనీ,రాశి నగర్, కొత్తూరు, నాగరాజు తోట, వెదుల్ల నరవ కాలనీ, గంగవరం కుంచువాని పాలెం, ముత్యమాంబ కాలనీ, వెదుల్ల నరవ శివాలయం.మొదలగు ప్రాంతాల్లో రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజీలు ,డ్రైన్ ల పనులు ప్రారంభోత్సవానికి స్థానిక కార్పొరేటర్ మొల్లి ముత్యాలు నాయుడు గారు ఆధ్వర్యంలో శంకుస్థాపన నిర్వహించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నంలో జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు మరియు జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు. ఈ యొక్క కార్యక్రమంలో వీరితోపాటు జీవీఎంసీ జోన్ 6 జోనల్ కమిషనర్ శేషాద్రి సీనియర్ నాయకులు ఇందల రమణ ,88వ వార్డు టీడీపీ అధ్యక్షులు గంతకోరు శివకుమార్, జనసేన అధ్యక్షులు వబ్బిన శ్రీకాంత్,గవర సత్యం, ఒమ్మి సత్యం,,తొకడ అర్జున్ వార్డు సెక్రటరీ ఉరుకుటి శ్రీను, యూత్ ప్రెసిడెంట్ చట్టీ రాము, కార్యదర్శి నక్క ప్రసాద్, మాడిస నర్సింగరావు , గొర్లి రమణ ,రాజాన పైడిరాజు, ఉరుకుటి రాజు , గండికోట వెంకీ , గొర్లి అప్పారావు, దాకరపు నూకరాజు, దాకరపు అప్పలసూరి, దాకరపు శ్రీను,జోగా నాయుడు, చొప్ప కనకరాజు, సారిపల్లి యన్నాజీ రావు, రాపర్తి కిషోర్ గారు పిన్నింటి అప్పలరాజు, జోగా బాలరాజు , మొత్తా అర్జున్, శివ , లింగం అప్పలరాజు మొదలగు 88 వ వార్డు ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు పెద్ద సంఖ్యలు ఈ యొక్క శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# భూ కబ్జాదారులు అరెస్ట్

## పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు



**మధురవాడ, సిటిజన్ టైమ్స్, జూలై 11:**
మాపూర్వీకులు సంబంధించిన స్థలం అంటూ తప్పుడుపత్రులు సృష్టించి అర్ధరాత్రి సమయంలో రేవల్లపాలెం (శ్రీనివాసపాఠశాల) దగ్గరలో బ్యాంక్ ఆఫీసర్స్ హౌసింగ్ కాలనీ లేఅవుట్ లో1500 గజాల స్థలమును చదును చేసి అడిగిన వారిపై తిరగ బడడంతో అసలు స్థల యజమానుల ఫిర్యాదుతో ముగ్గురు యువకులను నార్త్ సబ్ డివిజన్ ఏసిపి ఎస్ అప్పలరాజు ఆధ్వర్యంలో సీఐ జి.బాలకృష్ణ, ఎస్.ఐ.రాము ముద్దాయిలైన మధురవాడకు చెందిన బెవర అనిల్ కుమార్,బెవర వెంకటేష్ శ్రీకాకుళం జిల్లా సారవకోటకు చెందిన పగోటి దిలీప్ కుమార్ లను అదుపు లోకి తీసుకున్నారు.బెవర అనిల్ కుమార్ అనే వ్యక్తి వాళ్ళ ముత్తాత బేవర అప్పలనర్సయ్య అడంగల్ లో ఉన్నాయని స్థలం కబ్జాకు ప్రయత్నించాడు 2019లో ఇదే ముఠా ఇంకో స్థలం కూడా అమ్మారు 2023లో ఇదే తరహాలో భూ కబ్జాకు ప్రయత్నించారు భూ కబ్జాకు ప్రయత్నించిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని కోర్టుకు తరలించిన పీఎం పాలెం పోలీసులు.

# పెదబరడలో జనసేన-టీడీపీ కూటమి నేతల చొరవ

## 60 మీటర్ల గ్రావెల్ రోడ్డు నిర్మాణం

### జనతా శ్రేయస్సుకు కట్టుబడి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు, గ్రామస్థులు

### పెదబరడ పంచాయతీ జనసేన నాయకుడు కూడా రామకృష్ణ.





**చింతపల్లి (సిటిజన్ టైమ్స్) జూలై 11 :**
మండలంలోని పెదబరడ పంచాయతీకి చెందిన లోతుగడ్డ జంక్షన్ గ్రామస్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యకు రాజకీయాలకు అతీతంగా నేతలు, ప్రజలు కలిసికట్టుగా పరిష్కారం చూపించారు. గ్రామ ప్రజల కష్టాలను గుర్తించి, ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కూటమి నాయకులు ముందుకు వచ్చారు. గత కొంతకాలంగా ఇబ్బందులకు గురిచేస్తున్న 60 మీటర్ల గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులను స్వయంగా చేపట్టి ప్రజల మన్ననలు పొందారు. జనసేన పార్టీ పెదబరడ అధ్యక్షుడు కూడా రామకృష్ణ, కూటమి నాయకులు టీడిపి గెమ్మెలి మహేష్, గెమ్మెలి రమణ, పాంగి లక్ష్మణరావు, డుంబ్రిగూడ అబ్జర్వర్ పాంగి రాము తమ నాయకత్వ లక్షణాలను చాటుకున్నారు. వీరితో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ గెమ్మెలి రాజేశ్వరితో పాటు గ్రామస్థులైన రమణ బాబు, చిట్టిబాబు, పండా చిన్న, సూరిబాబు, లోవరాజు, జీవి రమణ, మట్టా లక్ష్మి, భవాని తదితరులు కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాలకుల నిర్లక్ష్యంతో మూలనపడిన ఈ సమస్యను గుర్తించి, అందరూ కలిసి శ్రమదానం చేసి రోడ్డును పూర్తి చేశారు. ఈ సామూహిక కృషి వల్ల గ్రామంలో రవాణా మెరుగుపడిందని, ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నేతల చిత్తశుద్ధిని, గ్రామస్థుల సహకారాన్ని ఈ నిర్మాణం స్పష్టం చేసిందని పలువురు ప్రశంసించారు.

# విద్యాభివృద్ధి పట్ల ఆసక్తి పెంచుకోవాలి..!!

## జ్ఞానేశ్వర్ దిశా నిర్దేశం





**సిటిజన్ టైమ్స్, ఆనందపురం,జూలై 11:**
ఆనందపురం మండలం పెద్దపాలెం గ్రామపంచాయతీలో ఉన్న శ్రీభవిష్య జూనియర్ కాలేజీలో ఒక ప్రత్యేక కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కాలేజీ డైరెక్టర్ మరిసెట్టి రామారావు, ప్రిన్సిపాల్ బండ్రెడ్డి రాజ్‌కుమార్ లు నిర్వాహకులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మరుపిల్ల సాయి జ్ఞానేశ్వర్, బావిశెట్టి రాజు హాజరై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. విద్యార్థులు విజ్ఞానంలో అభివృద్ధి చెందాలంటే శ్రమతో పాటు దిశా నిర్దేశనం కూడా అవసరం అనే విషయం గురించి వారు స్పష్టంగా వివరించారు. డైరెక్టర్ మరిసెట్టి రామారావు మాట్లాడుతూ, మన కాలేజీని విద్యారంగంలో ఉత్తమ స్థాయికి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నా మన్నారు. విద్యార్థుల విజయం మన లక్ష్యం,అని తెలిపారు. ప్రిన్సిపాల్ బండ్రెడ్డి రాజ్‌కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేలా నాణ్యమైన బోధన, సమర్థవంతమైన దిశానిర్దేశన కల్పించడమే మా ఆశయం, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యపై అభిరుచి కలిగించేలా ఈ వేడుక విద్యార్థులకు ఒక స్ఫూర్తిదాయకమైన అనుభవంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మరుపిల్ల సాయి జ్ఞానేశ్వర్ రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి ఏఎంసీ డైరెక్టర్ గా కుప్ప రామలక్ష్మి..!!



**సిటిజెన్ టైమ్స్, ఆనందపురం, జూలై 11:**
భీమిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఆనందపురం గ్రామానికి చెందినటువంటి కుప్ప రామలక్ష్మి ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కి మరి ముఖ్యంగా భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల సందీప్ అన్న కి మరియు ఆనందపురం మండల కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడిన వాళ్లకి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని ఈరోజు నాకు బాధ్యతను ఇచ్చినందుకు జనసేన పార్టీకి ఉత్సాహంతో పని చేస్తానని మండలంలో అనేక జనసేన కార్యక్రమాల్లో కరోనా టైం నుండి ఇప్పటివరకు అనేక సామాజిక కార్యక్రమాల్లో అనేక ప్రజా సమస్యల పైన పోరాటాలు చేశానన్నారు. ప్రభుత్వం నన్ను గుర్తించి నాకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఒకపక్క పార్టీ కార్యక్రమాలతో పాటు మరోపక్క సమాజ సేవ చేస్తూ జై జవాన్ ఫౌండేషన్ స్థాపించి నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గంలో అనేక మెడికల్ క్యాంపు బ్లడ్ క్యాంపులు అన్నదాన కార్యక్రమాలు ఆపదలో ఉన్న వాళ్ళకి ఎంతోమంది కి సహాయ సహకారాలు అందిస్తూ నేను చేస్తున్న సేవా కార్యక్రమాలు జనసేన పార్టీ నియోజకవర్గంలో క్రియాశీలకంగా ప్రజా సేవ చేస్తున్నందుకు ను ఈ గౌరవం దక్కిందన్నారు. ప్రతి కార్యక్రమాల్లో నాకు సపోర్ట్ గా నిలబడిన జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు శేఖర శ్రీనుబాబు, కృష్ణయ్య, మజ్జి శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, తమ్మిన అప్పలరాజు లతోపాటు మండల కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా నన్ను ఇంతగా ప్రోత్సహించిన తన భర్త కుప్పరాజశేఖర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# హార్మోనియం కళాకారుడికి ఘన సత్కారం..!



**సిటిజన్ టైమ్స్, ఆనందపురం,జూలై 11:**
విశాఖపట్నం ఉషారాణి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమ సందర్భంగా పౌరాణిక నాటక రంగములో హార్మోనియం వాయిద్య కాళాకారులు ముంతా లక్ష్మణ ని ఘనంగా సత్కరించడమైనది.కలియుగ వీర బహుదు డు మరియు నంది అవార్డు గ్రహీత వంకాయలు మారుతీ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది.ఆయన మాట్లాడుతూ సనాతన హైందవ సమాజంలో గురువుకు తల్లిదండ్రులు లకు తగిన స్థానం ఉందన్నారు .కార్యదర్శి ఉప్పాడ అప్పారావు మాట్లాడుతూ పుర్వకాలంలో గురువులను శిష్యులు ప్రసన్నం చేసుకుని వారి నుండి విద్యా బుద్ధులు నేర్చు కొని వుండేవారు.ఆషాఢ శుద్ధ పౌర్ణమి , గురుపౌర్ణమి వ్యాస పూర్ణిమ అని అంటారు. ఈ రోజు గురువుని గౌరవించడం ప్రాముఖ్యత గా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నటులు రెడ్డి తిరుపతి నాయుడు ఎం. సత్యనారాయణ .ఎం. ఎస్. నాయిడు.జి. ఎస్. నాయుడు పవన్ తదితరులు పాల్గొని గురువులను సత్కరించారు.

# పార్టీలకతీతంగా వాసుపల్లి సేవలు...

## టిడిపి వార్డు నేతకు రూ. 5000 ఆర్థిక సాయం



**జగదాంబ, సిటిజన్ టైమ్స్, జూలై 11:**
దక్షిణ నియోజకవర్గంలో నిస్వార్థ సేవలు అందించే మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పార్టీలకు అతీతంగా 33వ వార్డుకు చెందిన టిడిపి నేతకు రూ. 5000 మెడికల్ ఖర్చులకు అందజేశారు. ఆసీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం రమేష్ రెడ్డికి సొంత నిధులతో ఐదు వేల నగదును అందజేశారు. టీడీపీ పార్టీలో విశేషాలు అందించి ఇటీవల షుగర్ వ్యాధి వలన తన ఎడమ కాలును తొలగించడం జరిగింది. విషయం తెలుసుకున్న వాసుపల్లి గణేష్ కుమార్ ఆర్థిక ఇబ్బందలు పడుతున్న ఆయనకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ కులం మతం, పార్టీ చూడకుండా సేవ చేయాలన్న జగనన్న ఇన్స్పిరేషన్ తో తోచిన సహాయం అందించగలుగుతున్నానని చెప్పారు. నిస్వార్థ ప్రజా సేవతోనే నాయకుడు కాగలడని, స్వార్థపూరిత రాజకీయాలు తనకు మొదటి నుండి అలవాటు లేదని ఈ సందర్భంగా వాసుపల్లి తెలిపారు. తనను నమ్మిన ప్రజలకు కార్యకర్తలకు ఎప్పుడు అండగా నిలవడమే తన లక్ష్యమని వాసుపల్లి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అంగనవాడి వైస్ ప్రెసిడెంట్ కొల్లి సత్యవతి , సౌత్ అంగనవాడి ప్రెసిడెంట్ కొణతాల కృష్ణవేణి, అరుగుల రాజు,కోరాడ సురేష్, పిల్లి అజయ్ రెడ్డి చింతకాయల వాసు, గంగళ్ల రామరాజు, బూరెల చిన్న, తమ్మినేని శీను తదితరులు పాల్గొన్నారు.

## 13 వ వార్డు అధ్యక్షుడుపోత్ర కొండా ధర్మారావు ఆధ్వర్యంలో సూపరిపాలన తొలి అడుగు

**ఆరిలోవ,సిటీజన్ టైమ్స్, జులై :11**
తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మరియు పోత్రకొండా ధర్మారావు ఆదేశాలు మేరకు 13వవార్డులో 14 బూత్ కన్వీనర్ కర్రి మణి అధ్యర్యంలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఆపరేషన్ కాలనీలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు పొత్రకొండ ధర్మారావు ,టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి , యూనిట్ ఇంచార్జ్ సోనాపురం సుధాకర్ ,వారణాసి అప్పారావు, నెల్లి అప్పారావు , కుర్రి లక్ష్మి, మజ్జి శ్రీదేవి ,ఊహ,తదితరులు పాల్గున్నారు.





# జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 11 వినతులు





**ఎంవీపీ కాలనీ, సిటిజన్ టైమ్స్, జూలై-11**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 11 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న %ఆస్త్రష్ఠఐ% కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 11 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 01, 3వ జోన్ కు 02, 4వ జోన్ కు 01, 5వ జోన్ కు 01, 6వ జోన్ కు 03, 8వ జోన్ కు 02 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**గోపాలపట్నం, సిటిజన్ టైమ్స్, జూలై 11:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 62వ వార్డు త్రినాథపురం గ్రామంలో నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పి జి వి ఆర్ నాయుడు గణబాబు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మరియు ఇశాఖ జిల్లా ఇంచార్జి బాల విరాంజనేయులు పాల్గొని త్రినాథపురం దుర్గానగర్ మీదుగా వరకు ఇంటింటికి తిరిగి గడిచిన గత సంవత్సరం లో చేసిన అభివృద్ధి మరియు అందించిన సంక్షేమ ఫలాల గురించి ప్రతి ఇంటికి వివరిస్తూ పర్యటనలో ప్రజలు వారి చెప్పిన సమస్యలు నివృత్తి చేశారు మన ప్రియతమ నాయకులు ప్రభుత్వం గణబాబు , హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మజ్జి. మాలి నాయుడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాటారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వనమహోత్సవం!




**సిటిజన్ టైమ్స్ భూపాలపల్లి జిల్లా:జులై 12**

భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ఎన్, నర్సయ్య, కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్,నర్సయ్య మాట్లాడుతూ...మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షించాలని, ఆయన సూచించారు. అలాగే ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అంతరించిపోతున్న అడవులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా మొక్కలు పెంచే కార్య క్రమాన్ని చేపట్టింద న్నారు. ఇందులో భాగం గానే ఈ ఏడాది కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహిస్తుందని ఆయన అన్నారు. వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బుర్ర రాజబాబు గౌడ్, రెడ్డి మల్ల యాకూబ్, బొక్క స్వామి, పోటు తిరుపతి, బరిగెల సంపత్, గుగులోత్ దేవోజి,%ష్ట్ర% అనసూయ, లైబ్రేరియన్ రాచకట్ల విజయ, జూనియర్ అసిస్టెంట్ ఎండి షఫీ, కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## దొంగతనం కేసును చేధించిన ఆరిలోవ క్రైమ్ పోలీసులు



**ఆరిలోవ, సిటీజన్ టైమ్స్,జూలై 11:**

బంగారు అభరణాలు చోరీ కేసును ఆరిలోవ పోలీసులు తక్కువ సమయంలో చేధించి ఉన్నతాధికారుల మన్ననలందుకున్నారు. ఈ కేసులో 3తులాల బంగారం ఆభరణాలను రికవరీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్ లో సిఐ చక్రధర్ రావు, ఎస్సై హరికృష్ణ, ఏసీబీ త్రినాధరావు మీడియాతో మాట్లాడుతూ ఘటన వివరాలను వెల్లడించారు. ఈ నెల మొదటి వారంలో జరిగిన చోరీ ఈ నెల 3వ తేదీన రోజుల క్రితం వివేకానంద నగర్ నివాసముంటున్న దర్శిని ప్రియా ఆయన భర్తతో కలిసి వృత్తిరిత్యా ఈ నెల 3వతేదీన ఇంటికి తాళం వేసి పార్వతీపురం వెళ్లిపోయారు. రాత్రి సమయంలో సమయంలో ఇంటి వెనక తలుపు పగలగొట్టి లోపలికి ప్రవేశించి అల్మారాలో దాచిన 3తులాల బంగారు నెక్లెస్, ఉంగరం బ్రాస్లెట్ దొంగిలించారు. పార్వతిపురం నుంచి తిరిగి వచ్చిన ఆ దంపతులకు ఇంటికి వెనక తలుపు విరగొట్టి ఉండడాన్ని గమనించి లోపలి ప్రవేశించి చూడగా అల్మారాలో నుంచి బంగారు ఆభరణాలు దొంగతనం అయినట్లు గుర్తించారు. వెంటనే ఆరిలోవ పట్టణ పోలీసులు ఫిర్యాదు చేయగా ఎస్ఐ హరికృష్ణ కేసు నమోదు చేయగా, సీఐ చక్రధర్ రావు దర్యాప్తు చేపట్టారు. దొంగతనం జరిగిన స్థలాన్ని సందర్శించి దర్యాప్తు చేసి సిసి పుటేజ్ ఆధారంగా నిందితుడు గుర్తించి విశకట్ల సాయికుమార్ తండ్రి పేరు నాగరాజు తోటగరువు వద్ద నేరస్థుడు ఉన్నట్లు సమాచారం అందుకుని పట్టుకున్నామన్నారు. దొంగలించబడిన మొత్తం స్వాధీనం చేసుకున్నారు. రెండు రోజుల్లో కేసు చేదించి బంగారు ఆభరణాలను రికవరీ చేసిన పోలీసులను ఎస్పీ అభినందించి,రివార్డులు సిపి ద్వారా అందజేస్తామని తెలిపారు.ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటే 100 ఒకటి నెంబర్కు ఫోన్ చేసి సమాచారంఅందించాలన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ ఇంటికి కెమెరాలు చేసుకోవాలని సూచించారు సమావేశంలో ఎస్పీ త్రినాధ రావు పాటు సీఐ. చక్రధర్ రావు, ఎస్ఐ.హరికృష్ణఇతర సిబ్బంది ఉన్నారు.

## టీచర్ గా మారిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్!



**సిటిజన్ టైమ్స్ పెద్దపల్లి జిల్లా:జులై 12**

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడంలో జిల్లా అధికార యంత్రాంగాన్ని నిత్యం అప్రమత్తం చేస్తూ బిజీగా ఉండే ఓ జిల్లా కలెక్టర్ కాసేపు టీచర్ గా మారారు. విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. అనంతరం పారుపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, శిథిలవస్తులో ఉన్న చెంచుల ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముత్తారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని ఆయన సూచించారు. అదేవిధంగా మచ్చుపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతంగా చేయాలని ఆయన అన్నారు. పల్లె దావఖానల ద్వారా గ్రామ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల చెందిన అధికారులు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవీఎంసీ పార్కులు, ఖాళీ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించండి

### నగర మేయర్ పీలా శ్రీనివాసరావు


**అల్లిపురం, సిటిజన్టైమ్స్,జులై11:**

జీవీఎంసీ పార్కులు, ఖాళీ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు రెవిన్యూ, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు , రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలోని జీవీఎంసీ పార్కులు, ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. నగరంలో చాలావరకు ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని వాటిని నియంత్రణించవలసిన అవసరం ఉందని అధికారులకు తెలిపారు. నగరంలో పార్కులు, ఖాళీ స్థలాలు ఎన్ని ఉన్నాయని, ఆక్రమణకు గురైనవి, అభివృద్ధి చేసిన పార్కులు, పరస్పర బదలాయింపు ద్వారా మార్పిడి చేసిన స్థలాలు, పార్కులు వాటి వివరాలు పూర్తి నివేదిక సోమవారం నాటికి ప్రభుత్వ జీవోలతో సహా అందించాలని, ఖాళీ స్థలాలు,



పార్కులపై తప్పుడు సమాచారం ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మేయర్ అధికారులను హెచ్చరించారు. పార్కులు, ఖాళీ స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడతానని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో చీఫ్ సిటి ప్లానర్ ఎ. ప్రభాకర్, డి సి (ఆర్) ఎస్. శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ మీనా కుమారి, డిప్యూటీ సిటీ ప్లానర్లు ధనుంజయ రెడ్డి, హరిదాస్ రామ్మోహన్, జీవీఎంసీ రెవెన్యూ ఆఫీసర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు ఇతర పట్టణ ప్రణాళిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రుల శంకుస్థాపన!



**సిటిజన్ టైమ్స్ హైదరాబాద్:జులై 12**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. యూసుఫ్‌గూడా సర్కిల్ పరిధిలో రూ.5.12 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన స్వీకారం చుట్టారు. దీంతోపాటు..గురుద్వార్ కమన్ వద్ద రూ.100.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు రాష్ట్ర మంత్రుల తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రహదారి సదుపా యాలను టెక్నాలజీతో కూడిన మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ అభివృద్ధి పనులకు ప్రజలకు ఉపయోగపడే విధంగా నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని మంత్రి వెంకట స్వామి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా సైకిల్ పంపిణి



**రామచంద్రపురం సిటిజన్ టైమ్స్ న్యూస్ జులై 11**

కాపవరం గ్రామంలో హైస్కూల్ నందు ఇతర గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు ఉచితంగా సైకిల్లు ఎంపీటీసీ రెడ్నం సతీష్ సహాయం చేశారు. ఉచిత సైకిల్ పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని చేతులు మీదుగా విద్యార్థి,విద్యార్థులకు సైకిల్ అందించడం జరిగింది. ఇందులో వెల్ల గ్రామం నుంచి కాశి అక్షయ,సూర్యతేజ, కందులపాలెం గ్రామం నుంచి కదలి కావ్య, విద్యార్థులకు రెండో విడతగా మొత్తం 6 సైకిళ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని మాట్లాడుతూ ఎంపీటీసీ రెడ్నం సతీష్ ఇతర గ్రామాల నుండి వచ్చే వారికి సైకిల్ ఉచితంగా ఇవ్వడమే కాకుండా తన ఎంపీటీసీ పరిధిలో ఉన్న తాడిపల్లి గ్రామం నుండి 6 వ తరగతి చదువుతున్న పితాని ఆక్షిత, మాచవరపు శంకరి నాగ నిత్య తల్లితండ్రుల అభిప్రాయం ప్రకారం ఆటో మీద ఉచితంగా తీసుకుని రావడం ఆయన సేవాతత్పరతకు నిదర్శనమని కొనియాడారు. వీరే కాకుండా ఎప్పుడైనా ఇతర గ్రామాల నుండి ఎంత మంది విద్యార్థులు కాపవరం హైస్కూల్ నందు జాయిన్ అయిన వారందరికీ ఉచితంగా సైకిల్ పంపిణీ చేస్తానన్న మాట తన గ్రామంలో ఉన్న హైస్కూలు అభివృద్ధి చేయుటకు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రెడ్నం సతీష్,గ్రామ సర్పంచ్ యనమదల మంగాదేవి,విద్యా కమిటీ చైర్మన్ గీసాల వీర వెంకట రామ్ ప్రసాద్,పంచాయతీ కార్యదర్శి రఘు,హెల్త్ అసిస్టెంట్ దివ్య,ప్రధానోపాధ్యాయులు ముమ్మిడి సత్యనారాయణ,ఉపాధ్యాయులు వాసంశెట్టి వెంకట రమణ,స్కూల్ మాజీ చైర్మన్ ప్రస్తుత గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మత్తి లక్ష్మీ మణిమాల,విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా రోడ్డు మధ్యలో గొయ్యి..



**ద్వారకాతిరుమల, సిటిజెన్ టైమ్స్, జూలై,11**

ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల టు భీమడోలు రోడ్డులో కుంకుళ్ళమ్మ గుడి సమీపంలో నీ ఆపోజిట్ రోడ్లో మధ్యలో పెద్ద గుంట ఏర్పడి వాహన దారులకు ఇబ్బందికరంగా ఉంది. నిత్యం వేలాది మంది భక్తులు ద్వారకా తిరుమల స్వామివారిని దర్శించుకునేందుకు వస్తూ ఉంటారు తిరుగు ప్రయాణంలో అది రాత్రి సమయంలో అయితే గుంట కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురి అయ్యి క్షతగాత్రులవుతున్నారు. వర్షా కాలంలో ప్రమాదాలు ఎక్కువ అయ్యే అవకాశం ఉందని,సంబంధిత అధికారులు రోడ్ మరమ్మతు చేయాలని భక్తులు, స్థానికులు కొరుచున్నారు.

# బీసీ రిజర్వేషన్లకు రేవంత్ రెడ్డి, సర్కార్ గ్రీన్ సిగ్నల్?



**సిటిజన్ టైమ్స్ హైదరాబాద్:జులై 12**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం లో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పంచాయతీ రాజ్ చట్ట సవరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపింది. దీనిపై త్వరలోనే ఆర్డినెన్స్ ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నది. అందుకే అసెంబ్లీ ప్రొరోగ్ చేసినట్లు సమాచారం. త్వరలోనే ప్రత్యేక అసెంబ్లీ సమావే శాలు నిర్వహించాలనీ నిర్ణయం తీసుకున్నారు. దాదాపు నాలుగు గంటలకు పైగా జరిగిన ఈ భేటీలో అనేక అంశాలు చర్చకు వచ్చాయి గత కేబినెట్ సమావేశాల్లో 23 శాఖలకు సంబంధించి చర్చించిన 327 అంశాల పురోగతిపై రివ్యూ చేశారు. రాష్ట్రంలో కొత్తగా రెండు ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటుకు క్యాబినెట్ ఓకే చెప్పింది ఇందులో ఏమిటి సెయింట్ మేరీ రిహాబిలీ టేషన్ యూనివర్సిటీలు ఉన్నాయి. అంతేగాకుండా.. హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేయాల్సి ఉంది. సమావేశం అనంతరం ఎన్నికలపైనా కీలక ప్రకటన చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వర్షాలు, వరదలను ఎదుర్కొనేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు యంత్రాంగాన్ని సన్నద్ధం చేయడంపైన ఈ కేబినెట్‌లో చర్చ జరిగింది. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, జరిగిన అమలుపైనా చర్చించారు.

# బీసీ రిజర్వేషన్ 42శాతం పెంపుపై కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**సిటిజన్ టైమ్స్ కాటారం జూలై 12**

తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, కేబినెట్ సమా వేశంలో నిర్ణయించడం పై హర్షం వ్యక్తం చేస్తూ, శుక్రవారం భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీ సీ నాయకులు సంబు రాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోనీ అంబేద్కర్ కూడలి వద్ద టపాసులు పేల్చి, నినాదాలు చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు మంత్రి శ్రీధర్ బాబు, చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. సామాజిక న్యాయం తోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల సాధన కోసం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని,ఎన్నికల ప్రణా ళిక లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి గురువారం నిర్వహించిన కేబినెట్ సమావేశంలో హామీ అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు బీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు భట్టిప్రోలు

**భట్టిప్రోలు సిటిజన్ టైమ్స్ జులై 11**

భట్టిప్రోలు మండలం వెల్లటూరు యూనిట్ లో చింతమోటు గ్రామంలో చందోలు సుశీల ఎన్ పి ఎం షాప్ ను ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ నీలం ప్రకాష్ కుమార్,ఎన్ ఎఫ్ ఏ లక్ష్మి ప్రసన్న సందర్శించడం జరిగింది.ఐ సి ఆర్ పి ఎస్ చందోలు సుశీల మినీ ఎన్ పి ఎం షాపు నందు అజ్ఞాస్త్రం,కోడిగుడ్డు నిమ్మరసం,ఫ్రూట్ లిక్విడ్ తయారు చేయడం జరిగింది ఎన్ ఎఫ్ ఏ లక్ష్మి ప్రసన్న అక్కడ వున్న మహిళా రైతులతో మాట్లాడుతూ సుశీల షాప్ లో ప్రకృతి సిద్దమైనటువంటి కాషాయలను గ్రోత్ ప్రమోటర్స్ ను తయారు చేయడం జరిగింది.ఇవి గ్రామంలో ఉన్నటువంటి రైతులు అందరు కూడ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు ఎం టీ నీలం ప్రకాష్ మాట్లాడుతూ అందరు కూడ ప్రకృతి సిద్దమైనటువంటి పంటలు పండించి తినడం ద్వారా అందరు ఆరోగ్యంగా ఉంటారు అని తెలియజేయడం జరిగింది.తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం పొందవచ్చు అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. వెల్లటూరు యూనిట్ ఇంచార్జి.సునీత, ఎన్ ఎఫ్ ఏ లక్ష్మి ప్రసన్న ఐ సి ఆర్ పి లు చందోలు సుశీల పరిస ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.




# ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ సర్వ సభ్య సమావేశం

**సిటిజెన్ టైమ్స్ వై. ఎస్. ఆర్. కడప జులై 11.**

కడప టౌన్ ద్వారకానగర్ లోని ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆఫీస్ లో డిస్ట్రిక్ట్ చైర్మన్ కిషోర్ ఆధ్వర్యంలో జరిగింది.ది. ఎన్. సి. ఆర్. సి. చైర్మన్ డా!!సాయి రమేష్ ఆదేశాలతో మీటింగ్ జరపడం జరిగిందని,, ముఖ్య అతిధిగా,, స్టేట్ కోఆర్డినేటర్ మద్దెల. సురేష్ బాబు హాజరైనారు. అనంతరం సురేష్ బాబు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ. ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ లీడర్స్ చిత్తశుద్ధితో పనిచేయాలని,, ప్రతి స్కూల్, కాలేజీ లలో అవర్నెస్ ప్రోగ్రోమ్స్ చేస్తూ స్టూడెంట్స్ కు వస్తువును కొనే ముందు జాగ్రత్తగా అంటే కొనే వినియోగదారునికి కొన్ని హక్కులుంటాయాని, అదేవిదంగా తయారు చేసే వాళ్లకి, సేవలు అందించే వ్యక్తులకు కొన్ని బాధ్యతలు వుంటాయని, తూనికల కల్తీ గురించి, వ్యాపారవిధాణాల గురించి యు. సి. డి. అక్రమ రవాణా గురించి కొన్ని చట్టాలున్నాయని. ఆ చట్టాలు ఎఫెక్టివ్ గా లేనందున,, ఆయాదేశాలలో వున్న ఉత్పత్తుల కంపెనిలు మోసం చేస్తున్నాయని, దీనిని మొట్టమొదటి సారిగా 1962 మార్చ్ 15తారీకున అమెరికా కు చెందిన జాన అఫ్ కిరన్ అనే అతను 4 హక్కులను అందించారు అవి

1.ఎంచుకొనే హక్కు
2.భద్రత హక్కు
3.సమాచారం పొందే హక్కు
4.వినబడే హక్కు





అనంతరం మన దేశాన్ని రక్షించడానికి 1986లో ఈ వినియోగదారుల చట్టం అనేది వచ్చిందని,, దీని ద్వారా ఇంకా రెండింటిని చెచ్చారని. అవి

5.నష్టపరిహారం పొందే హక్కు
6.వినియోగదారుల విద్యాహక్కు. ఇలా ఆరు హక్కుల గురించి ప్రతి విద్యార్థికి అవగాహన కల్పించాలని,, అలాగే వాటర్ ప్లాంట్ లలో ఎలాంటి సర్టిఫికెట్ లేకుండా నడపడాన్ని కండిస్తున్నామన్నారు. అపరిశుభ్రంగా, అత్యధిక రేట్లు అమ్ముతున్న వాటిని, అధిక ఫీజులు, చెప్పిన రేటుతో చదువుచెప్పాల్సిన ప్రైవేట్ పాఠశాలను, ఏదోఒకటి చూపించి డబ్బులు గుంజుతూ మోసం చేస్తున్నారని, సినిమా థియేటర్ లో,, బ్రాందీ షాప్స్ లో వాటర్ బాటల్స్, కూల్ డ్రింక్స్ ఇష్టమొచ్చినట్లు అమ్ముతున్నారని,, ఇలాంటి వాటిని కలెక్టర్ పరిశీలించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ సమావేశానికి వైస్ చైర్మన్ ఉమామహేశ్వర్ రావ్,, కోట. సుబ్బారావు, సుబ్బారెడ్డి, జనరల్ సెక్రెటరీ బద్వేల్ సురేష్, చలపతి, ఈశ్వరయ్య, మీడియా కోఆర్డినేటర్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించటం చరిత్రాత్మక నిర్ణయం ప్రభుత్వ సలహాదారు కే. కేశవ రావు

## గాంధీ భవన్ లో ఘనంగా బీసీ రిజర్వేషన్ సంబరాలు

## రిజర్వేషన్ పెంపుదలకు అన్ని పార్టీలు సహకరించాలి - మంత్రి వాకిటి శ్రీహరి

## సమన్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం - రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## సంబరాల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, సిటిజన్ టైమ్స్, జూలై 11:**

రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ సమావేశం లో రిజర్వేషన్లు కల్పించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలపటం చరిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె. కేశవ రావు తెలిపారు. విద్య, ఉద్యోగాలతో పాటు.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీసీలకు ఈ మేరకు రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను ఈ ఏడా మార్చిలో శాసనసభ ఆమోదించింది. ఇటీవలే పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అంశంపై హైకోర్టు కూడా నెలాఖరులోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటన్నింటిపై చర్చించిన మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో మంత్రి వాకిటి శ్రీహరి రిజర్వేషన్ పెంపుదలకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని పేర్కొన్నారు. అదేవిధంగాఎన్నో దశాబ్దాలుగా రిజర్వేషన్ పెంపుదల కోసం ప్రయత్నం చేసి సాధించలేకపోయామని,కానీ నేడు ఎంతో పట్టుదలతో కామారెడ్డి డిక్లరేషన్ అమలుకోసం కోర్టు పరంగా చిక్కులు రాకుండా డెడికేషన్ కమిషన్ నియమించామని తెలిపారు. రిజర్వేషన్ పెంపుదలకు రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి సారధ్యంలో అతి త్వరలో రిజర్వేషన్లు అమలుచేసి చిరకాల స్వప్నము సాధించబోతున్నామని తెలిపారు.



# రిమ్స్‌లో మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి పెట్టండి

## సీపీఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్



**సిటిజెన్ టైమ్స్ వై. ఎస్. ఆర్. కడప జులై 11**

కడప జిల్లా అధికార యంత్రాంగం రిమ్స్ లో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిపిఎం పార్టీ కడప నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు ఉదయం సిపిఎం కడప నగర కమిటీ ఆధ్వర్యంలో రిమ్స్ లో పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన సమస్యలపై త్వరలో అధికారులకు వినతి పత్రాలు సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. రిమ్స్ లో ఏర్పాటుచేసిన మంచినీటి ట్యాంకులు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని ఉపయోగించేలా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.మంచినీరు కావాలంటే క్యాంటిన్ల దగ్గరికి వెళ్లి 20 రూపాయలు చొప్పున కొనుక్కోవాల్సి వస్తుందని ఇది ప్రజలకు భారంగా మారుతోందని ఆయన అన్నారు. రిమ్స్ బయట ఏర్పాటు చేసిన క్యాంటీన్లో కొన్ని క్యాంటీన్లు నెలలో 15 రోజులు, ఇంకొన్ని క్యాంటీన్లు 15 రోజులుగా విడగొట్టి వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, దీని కారణంగా సామాన్య ప్రజలు దోపిడీకి గురవుతున్నారని ఆయన తెలిపారు.తక్షణమే ఈ పద్ధతిని రద్దుచేసి అన్ని రూములలో వ్యాపారాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఉన్న ట్యాంకుల నిర్వహణను మెరుగుపరచాలని ఆయన డిమాండ్ చేశారు.భవన నిర్మాణంలో పైపులు లీకేజీ కారణంగా బాగా దెబ్బతింటున్నాయని, వాటిని తక్షణమే రిపేర్లు చేసి భవన నిర్మాణాలు దెబ్బతినకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణంలో ఉన్న కిటికీ అద్దాలు కొన్ని ధ్వంసం అయ్యాయని, వాటిని రిపేర్లు చేయించి తక్షణమే ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాపుల వార్డు వద్ద లక్షల రూపాయలు ఖర్చుపెట్టి విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు చేశారని, దాన్ని వినియోగంలోకి తీసుకు రాకపోవడం వల్ల అది తుప్పు పట్టే ప్రమాదం ఉందని, దానిని తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. నవజాత శిశువు సంబంధీకులు వేచి వుండే గది దగ్గర ఉన్న లిఫ్ట్ అందుబాటులోకి తీసుకురావాలని, వార్డుల్లో ఫైర్ బాక్స్ పగిలిపోయి తుప్పు పట్టి ఉన్నాయని, వాటి స్థానాలలో తక్షణమే కొత్త ఫైర్ బాక్స్ లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.వికలాంగులకు కేటాయించిన మరుగుదొడ్లను స్టోర్ రూమ్ గా మార్చారని, వాటిని వికలాంగులుకు మరుగుదొడ్లుగానే వుండేటట్టు చూడాలన్నారు. పేషంట్ల సంఖ్య ఎక్కువగా ఉన్నందున ఒక మంచి నీటి ట్యాంకు సరి పోవడం లేదని , మరొక ట్యాంకు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ పర్యటనలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బి దస్తగిరి రెడ్డి పార్టీ నాయకులు నరసింహ, జార్జి తిమ్మయ్య పాల్గొన్నారు.

# తల్లికి వందనం షరతులు లేకుండా ప్రతి విద్యార్థికి అందచేయాలి

## కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు డిమాండ్



**సిటిజెన్ టైమ్స్ వై. ఎస్. ఆర్. కడప. జులై 11.**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తల్లికి వందనం కొంత మంది విద్యార్థులకే చెందుతూ ఉంది అని ఎన్. ఎస్. యు. ఐ. జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు అన్నారు. విద్యార్థులను మోసం చేయడం లో నాడు వైసీపీ ప్రభుత్వం,ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం లు రెండు దొందూ దొందే అని మామిళ్ళ బాబు అన్నారు.అప్పుడు వైసీపీ ప్రభుత్వం లో విద్యార్థుల దగ్గర నుండి రెండు వేలు నొక్కారు,ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం కూడా రెండు వేలు రూపాయలు విద్యార్థుల సొమ్మును దోచుకోవడం మరీదారుణం అని మాట్లాడారు. చాలా మంది విద్యార్థులకు 13000 రూపాయలు మాత్రమే తల్లికి వందనం వచ్చింది , అంటే మిగతా రెండు వేల రూపాయలునొక్కేయడమే కదా , ఇదేనా కూటమి ప్రభుత్వం అభివృధి అంటే అని మాట్లాడినారు. ఈ రెండు ప్రభుత్వాలు దాచుకో ,దోచుకో అనే విధంగానే పని చేస్తుండటం దారుణము అని మాట్లాడారు .అంతేకాకుండా నిన్న జరిగిన పేరెంట్స్ మీటింగ్స్ లలో ఏ ఒక్కరు కూడా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మౌలిక వసతులు మీకు సరిగ్గా ఉన్నాయా లేవా అని విద్యార్థులను అడిగిన దాఖలాలు లేవు అని వాపోయారు.అంతేకాకుండా చాలా ప్రభుత్వ పాఠశాలలో ,గ్రౌండ్ లేక ,త్రాగటానికి నీరు లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు,కొన్ని చోట్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్న చోట్ల సరియిన రోడ్డు మార్గాలు లేక పాఠశాలకు రావటానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు అని మామిళ్ళ బాబు మాట్లాడారు , వీటన్నిటి పైన ప్రభుత్వం దృష్టి పెట్టాలని మాట్లాడారు.వెంటనే కూటమి ప్రభుత్వం షరతులు లేకుండా ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగం తరుపున డిమాండ్ చేస్తున్నాము.

# శ్రీకాకుళం జిల్లాలో వైసీపీ నేత దారుణ హత్య?





**సిటిజన్ టైమ్స్ శ్రీకాకుళం జిల్లా: జూలై 12**

శ్రీకాకుళం జిల్లాలో ఘోర సంఘటన చోటు చేసు కుంది,ఎచ్చెర్ల మండలం ఫరీద్ పేట గ్రామానికి చెందిన వైసీపీ నేత, ఉప సర్పంచ్ సత్తారు గోపి, శుక్రవారం మధ్యాహ్నం దారుణ హత్యకు గురయ్యాడు, కోయిరాల జంక్షన్ సమీపంలో గుర్తు తెలియని దుండగులు కొందరు గోపిపై రాడ్లు, కత్తులతో దాడి చేసి హత్య చేశారు. తల, మెడపై తీవ్ర గాయాలు కావడంతో గోపి అక్కడిక్కడే మృతి చెందాడు. రక్తపు మడుగులో పడిఉన్న గోపి మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు బోరున విలపించారు. సత్తారు గోపి దారుణ హత్య నేపథ్యంలో జాతీయ రహదారిపై బంధువుల ఆందోళనకు దిగారు. దాంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గోపి హత్య సంఘటనపై కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎంపీపీ మగతలవలస చిరంజీవి అనుచరుడే సత్తార్ గోపి.అని సమాచారం.


# జాప్ విశాఖ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా

# కె ఎం కీర్తన్, అప్పలరాజు ఎన్నిక..

**సీతమ్మదార, సిటిజన్ టైమ్స్, జూలై 11:**

జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ విశాఖ శాఖ అధ్యక్షులుగా కోస్టల్ జర్నలిస్టు దినపత్రిక ఎడిటర్ కె.ఎం. కీర్తన్, సీనియర్ జర్నలిస్ట్ జెవికె అప్పలరాజు ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగరంలోని గిరిజన భవన్ లో జరిగిన జాప్ ఉత్తరాంధ్ర ప్రతినిధుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాప్ విశాఖ శాఖకు సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాప్ వ్యవస్థాపకులు ఉప్పల్ లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు రవితేజ, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ఎన్ యు జె జాతీయ కార్యదర్శి శశి పర్యవేక్షణలో ఎన్నిక ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా జాప్ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కె ఎం కీర్తన్, అప్పలరాజులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే తమ ప్రధాన ఎజెండా అని తెలిపారు. తమ సభ్యుల సంక్షేమానికి రాబోయే రోజుల్లో పలు కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు





ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర నాయకత్వం మార్గదర్శకంలో పోరాడుతామని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల సాధనకు, వారి సమస్యల పరిష్కారానికి రాజీ పడకుండా పనిచేస్తామని తెలియజేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం, హెల్త్ కార్డులు, బీమా పాలసీ, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ లాంటి సదుపాయాల కోసం, కొత్త ఎక్రిడేషన్ కార్డుల మంజూరు కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని కీర్తన్, అప్పలరాజు తెలియజేశారు. తమపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యుల సంక్షేమానికి పాటుపడతామన్నారు. అదేవిధంగా ఎన్నిక నిర్వహించి తమకు బాధ్యతలు అప్పగించిన ఉప్పల్ లక్ష్మణ్ తో పాటు రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

**జనా వంతు సహాయం అందిస్తా**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్..**

జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విశాఖ నూతన కార్యవర్గం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కేఎం కీర్తన్, జె వి కె అప్పలరాజు తో పాటు మిగిలిన కార్యవర్గం ప్రతినిధులు మాధవ్ ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను జాప్ నాయకులు మాధవ్ దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వ్యవస్థాపకులు ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు రవితేజ, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ఎన్ యు జె జాతీయ కార్యదర్శి శశి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ను కలిశారు. పలు అంశాలపై నేతలు మాధవ్ తో చర్చించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన మాధవ్ కు సాలువాకప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. అదే విధంగా జాప్ విశాఖకు ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని మాధవ్ అభినందించారు.

## వృద్ధురాలిని చంపిన వ్యక్తి అరెస్ట్



**గజ్వేల్,సిటిజన్ టైమ్స్ జూలై 10**

వృద్ధురాలిని హత్య చేసి బంగారు, వెండి వస్తువులను దొంగలించిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్టు గజ్వేల్ ఏసీపీ నర్సింలు తెలిపారు.మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కోమటిపల్లికి చెందిన కిచ్చిగారి శివశంకర్ (36)ను వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఏసీపీ తెలిపారు.గత నెల 26న ధర్మారెడ్డిపల్లికి చెందిన నల్ల సత్తెమ్మను కొడవలితో నరికి చంపి మెడలోని బంగారు చైన్,చెవి కమ్మలను అపహరించుకుపోయినట్లు ఏసీపీ వివరించారు.

## ఉమెన్స్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్‌లో అవేర్నెస్ ప్రోగ్రాం







**వరంగల్, సిటిజన్ టైమ్స్, జూలై 11:**

ద నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ చైర్మన్ ఫౌండర్ డాక్టర్ సాయి రమేష్, తెలంగాణ స్టేట్ ఎక్సక్యూటివ్ మెంబెర్ చిగుమల మౌనిక వరంగల్ విచ్చేసిన సందర్భంగా హనంకొండ పింగిలి ఉమెన్స్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ లో అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క ప్రోగ్రామ్లకు కాలేజీ యొక్క ప్రిన్సిపాల్ బి చంద్రమౌళి సహకరించినారు ఈ యొక్క కార్యక్రమం లో కాలేజ్ స్టూడెంట్లు అందరూ పాల్గొనగా కాలేజ్ ఆడిటోరియంలో గొప్పగా జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో నేషనల్ ఫౌండర్ చైర్మన్ రమేష్ నేటి కాలంలో వినియోగదారులు ఎలా ఇబ్బంది పడుతున్నారు ఎలా మోసపడుతున్నారు వివరించి ముందు ముందు పిల్లలు కూడా ఎటువంటి మోసాలకు గురికాకుండా సైబర్ నేరాలకు మోసపోకుండా తమకు తామే విచక్షణతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మరియు ఎలా మోసపోతాము నిరంతరం ఈ సమాజంలో ప్రతి ఒక్కరు ఎలా మోసానికి గురవుతున్నారు ఏ యొక్క వస్తువులలో మరియు ఫుడ్ తినుబండారాల విషయంలో కూడా ఎలా కల్తీ మోసాలు జరుగుతున్నాయో ఆన్లైన్లో ఉన్న వస్తువులకు ఎలా మోసం జరుగుతుందో సైబర్ నేరాలతోని ఒక్కొక్కరు ఎలా మోసపోతారు అవన్నీ విపులంగా విశదీకరించినారు అలాగే నేషనల్ కన్స్యూమర్ రైట్స్ ఎలా కాపాడుతుందో అవన్నీ విషయాలు తెలియపరిచినారు

ఈ కార్యక్రమానికి వరంగల్ డిస్ట్రిక్ట్ చైర్మన్ గరేపల్లి ప్రభాకర్ మరియు తెలంగాణ స్టేట్ వైస్ చైర్మన్ మెరుగు రాధాకృష్ణ, చిటిమల్ల విజయకుమార్, వీరవల్లి సందీప్ మరియు బుర్రి ప్రభు మరియు సుధాకర్ మరియు కాలేజీ స్టాఫ్ డాక్టర్ మమతా, కవిత, రత్నమాల పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

## అధికార పార్టీకి కొమ్ము కాస్తున్న పోలీసులు

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు!



**సిటిజన్ టైమ్స్ మంథని: జూలై 12**

రాష్ట్రంలో శాంతి భద్రత లను పరిరక్షించవలసిన పోలీసు వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ముకాస్తుందని, మంథని నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నాయకులపై జరుగు తున్న అక్రమ అరెస్టులు మంథని నియోజకవర్గంలో జరిగిన అరెస్టులే ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు. పోలీసులకు ఖాకీ యూనిఫాం ఇచ్చింది దుద్దిళ్ల కుటుంబనికి కొమ్ము కాచేందుకు కాదు అనే విషయాన్ని పోలీసులు గ్రహించాలి.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ప్రకారమే మీకు ఉద్యోగాలు వచ్చాయని,మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. రామగిరి మండలానికి చెందిన మాజీ మార్కెట్ కమిటి చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూదరి సత్యనారాయణగౌడ్‌ను గురువారం రాత్రి అరెస్ట్ చేసి శుక్రవారం మంథని కోర్టులో హాజరుపర్చారు. కోర్టు నుంచి బెయిల్‌పై బయటకు వచ్చిన పూదరితో కలిసి ఆయన కోర్టు ముందు మీడియాతో మాట్లాడుతూ... మంథని నియోజకవర్గంలో బీసీ నినాదం ఎత్తుకున్న తమపై అణిచివేయాలనే ఆలోచనతో మంథని ఎమ్మెల్యే చాలా తెలివిగా ఇక్కడ బీసీ, ఎస్సీ అధికారులను పెట్టించి తమపై అక్రమ కేసులు బనాయించాలని చూస్తున్నారని పుట్ట మధు విమర్శించారు. కులాల మధ్య చిచ్చుపెట్టి మంట కాగుతున్నారని, పోలీసులను వాడుకోవడం మంథని ఎమ్మెల్యే అలవాటేనని ఆయన విమర్శించారు. ఇప్పటికే ఇక్కడి పరిస్థితులపై పోలీసులకు వివరించడం జరిగిందని, పరిస్థితులను అర్థం చేసుకోవాలని చెప్పినా పోలీసుల్లో మార్పు రావడం లేదన్నారు. మంథని సీఐ, రామగిరి ఎస్ఐతో పాటు పెద్దపల్లి ఎస్ఐ అత్యుత్సాహం ప్రదర్శించారని ఆయన మండిపడ్డారు. ఓ ప్రేమ వ్యవహారంలో పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న అమ్మాయిని పెద్దపల్లిలో తల్లిదండ్రులకు అప్పగించారని, అయితే తాలిబొట్టు తీసేసి ఇబ్బంది పెడితే మళ్లీ రామగిరికి వచ్చిందన్నారు. ఈ క్రమంలో గ్రామ పెద్దగా అక్కడకు వెళ్లిన పూదరిపై కేసు నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

### స్టాండింగ్ కమిటీలో రిపోర్టర్ల పై చర్చ కంటే

# సమస్యలపై చర్చిస్తే బాగుండేది

**తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ**

**జిహెచ్ఎంసి పరిధిలో భారీగా పెరుగుతున్న అక్రమ నిర్మాణాల వార్తలను తట్టుకోలేకనే ఆరోపణలు**

**ఒక్కొక్క కార్పొరేటర్ అక్రమ నిర్మాణాలపై కోట్లకు పడగలెత్తలేదా.?**

**గత ప్రభుత్వ అవినీతి కప్పిపుచ్చుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రిపోర్టర్ల పై ఆరోపణలు**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి రిపోర్టర్లకు దూరం పెంచడానికి కొంతమంది ప్రజాప్రతినిధుల కుట్రనా.?**

**అక్రమ నిర్మాణాలపై డిప్యూటీ జోనల్ కమిషనర్ల నిర్లక్ష్యంతో కోట్ల నష్టం**

**మున్సిపల్ శాఖ సక్రమంగా నిర్వహిస్తే రాష్ట్ర బడ్జెట్ కు సరిపోయేంత నిధులు**

**హైదరాబాద్, సిటిజన్ టైమ్స్, జూలై 11:**

జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రిపోర్టర్ల పై చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా మారాయని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ పేర్కొన్నారు. నకిలీ రిపోర్టర్లు ఒరిజినల్ రిపోర్టర్లు ఎలా ఉంటారు జిహెచ్ఎంసి స్టాండింగ్ సభ్యులు తెలపాలని సూచించారు. ఒక సంస్థలో పనిచేస్తున్న అందరి రిపోర్టర్లకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన కొంతమందికి ఇచ్చి చాలామందికి ఇవ్వకుండా పెద్దపెద్ద మీడియా సంస్థలు పనిచేస్తున్న రిపోర్టర్లు నకిలీ ఎలా అవుతారు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు మేయర్ తెలపాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నుండి జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న కార్పొరేటర్లు అదే ప్రజాప్రతినిధులు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ కోట్లలో సంపాదించిన విషయంపై స్టాండింగ్ కౌన్సిల్లో చర్చిస్తే బాగుండేదని నా డివిజన్లో ఎన్ని అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించిన అన్ని అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించిన అని గొప్పలు చెప్పుకుంటే దానిపై చర్చ జరిగి ఉంటే బాగుండేది కానీ వాళ్ళ అవినీతి అక్రమాలను బయటకు తీస్తున్న జర్నలిస్టులపై కక్ష సాధింపులు చేస్తూ రేవంత్ సర్కార్కు చెడ్డపేరు తీసుకొస్తున్న జిహెచ్ఎంసి కార్పొరేటర్ల పై జర్నలిస్టులు కచ్చితంగా వార్తలు రాయాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులు అంటేనే ప్రజల పక్షాన అని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి పాలకుల దృష్టికి తీసుకువెళ్లే వారధులు అన్న విషయం అధికారులు పాలకులు మర్చిపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల సమయంలో మీ వార్తలు కవర్ చేయడానికి అందరూ రిపోర్టర్లు కావాలి. మీ అవినీతి అక్రమాలను బయటకు తీస్తున్నందుకు ఇప్పుడు నకిలీ ఒరిజినల్ రిపోర్టర్ లంటూ పేర్లు పెట్టడం మీకే సాధ్యమని గౌటి రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని ఆర్ఎన్ఐ లేని పత్రికల రిపోర్టర్లు, యూట్యూబ్ ఛానల్ పేర్లతో అక్రమ నిర్మాణ దారులను వేధిస్తున్న విషయం నిజమేనని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి దానిని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఎప్పటికీ ప్రోత్సహించదని తెలిపారు. కానీ మీడియా పేరుతో అందరిని ఒకే గుడికి కింద చూడడం ఎంతవరకు సమంజసమని ప్రతి డివిజన్లో ప్రజల సమస్యలపై వార్తలు రాస్తే ఒక్క కార్పొరేటర్ కూడా ప్రజలలో తిరగలేదని కేవలం రిపోర్టర్లు ఎవరిని ఇబ్బందులకు గురి చేయకూడదన్న సదుద్దేశంతో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యాన్ని రాయడం లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు ఉన్న కార్పొరేటర్ల పై జర్నలిస్టులందరూ వాస్తవాలు రాస్తే రాబోయే ఎలక్షన్లలో ఒక్క కార్పొరేటర్ డిపాజిట్ కూడా రాదని రిపోర్టర్లను చులకన చేస్తూ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుల సమావేశంలో చర్చించడం కాలం వృధా తప్ప ఇంకేమీ లేదన్నారు. జిహెచ్ఎంసి కార్పొరేషన్ పరిధిలో ఒక్కొక్క కార్పొరేటర్ కోట్లకు పరిగెత్తారని అదే జిహెచ్ఎంసి కి ఆదాయం తెచ్చిపెట్టే విధంగా ఒక్క కార్పొరేటర్ కూడా తన కర్తవ్యాన్ని నిర్వహించలేదని పేర్కొన్నారు. మున్సిపల్ శాఖ ఆదాయం కరెక్ట్ గా చేస్తే మన రాష్ట్ర బడ్జెట్ అంత ఉంటుందని అంత ఆదాయాన్ని పక్కదారి పట్టిస్తుంది ప్రజా ప్రతినిధులు అధికారులే అన్నారు. డిప్యూటీ కమిషనర్లు జోనల్ కమిషనర్ల అవినీతితోనే జిహెచ్ఎంసి పరిధిలో అక్రమ నిర్మాణాలు భారీగా వెలుస్తున్నాయన్నారు, జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగం ఉండి కూడా నిరుపయోగమే అన్నారు, కావాలంటే దానిపై చర్చ పెట్టాలని గౌటి రామకృష్ణ సూచించారు. జిహెచ్ఎంసి రోడ్ల మరమ్మత్తులు, వీధి దీపాలు, మొక్కల పెంపకాలు, పార్కుల నిర్వహణ, ఫుట్ పాత్ ల ఆక్రమణ ఇలాంటి అనేక సమస్యలు ఉన్నాయి, వాటిపై స్టాండింగ్ కమిటీ సభ్యులు చర్చలు జరపరు, సమస్యలు తీర్చరు కానీ రిపోర్టర్ల పై చర్చలు పేరుతో రిపోర్టర్ల మనోభావాలను దెబ్బతీయడాన్ని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

**గత ప్రభుత్వ కార్పొరేటర్లే రిపోర్టర్లపై ఆరోపణలకు ముఖ్య కారణం**

గత ప్రభుత్వంలో చేసిన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ఇప్పుడు మీడియాపై రేవంత్ రెడ్డి సర్కార్ లో రిపోర్టర్లను చులకన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రిపోర్టర్లకు మధ్య దూరాన్ని పెంచడానికి కొంతమంది కార్పొరేటర్లు ఇలా చేయడం జరుగుతుందని, అవినీతి చేసింది గత ప్రభుత్వంలో, రిపోర్టర్ల పై ఆంక్షలు పెట్టేది కాంగ్రెస్ ప్రభుత్వంలోనా.? ఇది కేవలం రేవంత్ సర్కారుపై జరుగుతున్న రాజకీయ కుట్రగా గౌటి రామకృష్ణ పేర్కొన్నారు.

## మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోండి

**సిటిజన్ టైమ్స్ జూలై 11 అనపర్తి**

మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకోవాలని అనపర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వంశీకృష్ణ అన్నారు. అనపర్తి జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో శుక్రవారం దేశం కోసం మధ్యవర్తిత్వం అవగాహన వారోత్సవాలను న్యాయమూర్తి వంశీకృష్ణ ప్రారంభించి గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం న్యాయవాదులతో కలిసి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజి చేయదగ్గ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. అనపర్తి కోర్టుకు సంబంధించి ఇద్దరు శిక్షణ కలిగిన న్యాయవాదులను మధ్యవర్తిత్వం కోసం నియమించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రవి షణ్ముఖ రెడ్డి, రమణమూర్తి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణలో బిఎల్ఓ సూపర్వైజర్ల పాత్ర ఎంతో కీలకమైంది

### ఓటర్ల చేర్పులు, మార్పులు, తొలగింపుల లో స్పష్టమైన నిబంధనలు పాటించాలి.

### ఎన్నికల నిర్వహణ సమయంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటించాలి -స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం వి శివరామిరెడ్డి.

**కొమరోలు సిటిజన్ టైమ్స్, జూలై 11:**

ఎన్నికల నిర్వహణలో బిఎల్వోల, సూపర్వైజర్ల పాత్ర ఎంతో కీలకమైందని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వి శివరామిరెడ్డి పేర్కొన్నారు. కొమరోలు లోని మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలు లోగురువారం మండలంలోని 41 మంది బిఎల్ఓ లు సూపర్వైజర్లకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఆ కార్యక్రమానికి కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శివరామిరెడ్డి, గిద్దలూరు నియోజకవర్గం ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ ఇబ్రహీం ఖలీల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ, కేంద్రీ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తనతో పాటు చింతల పల్లె వీఆర్వో అంకయ్య ఢిల్లీకి వెళ్ళామని, అక్కడ ఎన్నికల నియమ నిబంధనలపై శిక్షణ పొందామని తెలిపారు. అక్కడ పొందిన శిక్షణను తమకు వివరిస్తున్నామని అన్నారు. అందువల్ల బిఎల్వోలు ఓటర్ల తొలగింపు, చేర్పులు ,మార్పులు తదితర వాటిపై ఎన్నికల కమిషన్ నియమ నిబంధన లోబడి విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. అంతేకాక ఖచ్చితమైన సమాచారంతోనే ఓటర్ల తొలగింపు చేర్పులు మార్పులకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గతంలో ఒక్కొక్క పోలింగ్ బూతులో 1500 మంది ఓటర్లు ఉండేవారని ,అయితే దీనితో పోలింగ్ బూత్ నివారణకు ఇబ్బందులు కలుగుతున్నాయనే ఆలోచనతో ఒక పోలింగ్ బూతులో కేవలం1200





మంది ఓటర్లు ఉండే విధంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని, మిగిలిన 300 మంది ఓటర్లను సమీప పోలింగ్ బూతులకు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు .సూపర్వైజర్లు కూడా బిఎల్ఓ లకు పూర్తి సహకారం అందిస్తూ వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. బిఎల్వోలు సూపర్వైజర్లు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్ల లక్ష్యాలను నెరవేర్చాలని కోరారు. గిద్దలూరు నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ ఇబ్రహీం ఖలీల్ మాట్లాడుతూ ఓటర్ల చేర్పులు మార్పులు తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను జాగ్రత్తగా నింపే విధంగా తగు సూచనలు సలహాలు ఇవ్వాలని, దరఖాస్తులలోని వివరాలను నిశితంగా పరిశీలించిన అనంతరమే వాటిని ఆమోదించాలని కోరారు. ఏవైనా సందేహాలు ఉత్పన్నమైన వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి వారి సూచనలను పాటించాలని కోరారు. తాసిల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని 41 మంది బిఎల్వోలు, సూపర్వైజర్లు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, రాబోయే రోజులలో కూడా అవే ఆశయాలతో లక్ష్యాలతో విధులు నిర్వహించి కొమరోలు మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టాలని కోరారు .ఆ కార్యక్రమంలో కొమరోలు డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్లు పెద్దదేవ నాయక్ ,రంగనాయకులు, శ్రీవిద్య తోపాటు 41 మంది బిఎల్ఓ లు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామిని దర్శించుకున్న గొట్టిపాటి, కందుల




**మార్కాపురం సిటిజన్ టైమ్స్, జూలై 11:**

శ్రీశైలంలో వెలసిన జ్యోతిర్లింగం శ్రీ మల్లిఖార్జున స్వామిని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , మార్కాపురం,గిద్దలూరు శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ముత్తుముల అశోక్ రెడ్డిలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మధ్యవర్తిత్వం ద్వారా సమస్యల పరిష్కారం

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి





**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు సిటిజన్ టైమ్స్, జూలై 11:**

మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు సామరస్య పూర్వకంగా పరిష్కారం చేసుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతీయ అన్నారు. రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారు ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాల్లో నిర్వహిస్తున్న మధ్యవర్తిత్వం ద్వారా సమస్యల పరిష్కారానికి అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఒంగోలు జిల్లా న్యాయస్థానంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయస్థానాల వ్యాజ్యాలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికారుల సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. భాస్కరరావు, సీనియర్ న్యాయవాదులు పైనీడి సుబ్బారావు, నెల్లూరు సత్య శ్రీనివాసులు, సిరిగిరి సరళ, గ్రేస్ కుమారి, న్యాయ సేవ సహాయకులు పి సతీష్ పాల్గొన్నారు.

# ఈ పంట నమోదు కార్యక్రమాలను పారదర్శకంగా చేపట్టాలి

### ఇలాంటి పొరపాట్లు లేకుండా, మార్గదర్శకాలను పాటిస్తూ ఈ పంట నమోదు కార్యక్రమం చేపట్టాలి.

### కొమరోలు తాసిల్దార్ జి భాగ్యలక్ష్మి.

**కొమరోలు సిటిజన్ టైమ్స్, జూలై 11:**

కొమరోలు మండలంలోని అన్ని గ్రామాలలో ఈ పంట నమోదు కార్యక్రమాలను పారదర్శకంగా, ఖచ్చితత్వం మార్గదర్శకాలను పాటిస్తూ నమోదు చేయాలని కొమరోలు తాసిల్దార్ జి భాగ్యలక్ష్మి తెలిపారు .ఈ పంట డిజిటల్ క్రాప్ సర్వే ఖరీఫ్ -2025 పై కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆ సందర్భంగా తాసిల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఈ పంట కార్యక్రమం మరింత ఖచ్చితత్వం, పారదర్శకంగా ఉండేలా మార్గదర్శకాలను ,విధివిధానాలను ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని తెలిపారు .వాటికి అనుగుణంగా వీఆర్వోలు ,వ్యవసాయ శాఖ సహాయకులు సమన్వయంగా పనిచేసి ఈ పంట నమోదు చేయాలని కోరారు. ఆ సందర్భంలో ఎలాంటి పొరపాట్లకు ,తప్పిదాలకు అవకాశం ఇవ్వరాదని ఆమె తెలిపారు. వ్యవసాయేతర భూములు, ప్రభుత్వ భూములకు ఈ పంట నమోదు చేయరాదని ఆమె వివరించారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో డౌన్లోడ్ చేయబడిన ప్రతి సర్వే నెంబర్ తప్పనిసరిగా జియో ఫెన్సింగ్ విధానంలో ఫీల్డ్ సర్వే చేసి ఫోటో తీయాలని, బహు వార్షిక పంటలు కూడా మరలా నమోదు చేయాలని, పంట వేయని బీడు భూములను పంట లేనట్లుగా నమోదు చేయాలని ఆమె కోరారు. రైతు సాగుచేసిన పంట వివరాలు, పంట రకం, నీటి వనరులు, తదితర వాటిని విధిగా నమోదు చేయాలని వివరించారు .కౌలు రైతులకు సిఆర్సి కార్డు



ఆధారంగా పంట నమోదు చేయాలని, పంట నమోదు తో పాటు ఈ కేవైసీ కార్యక్రమం కూడా త్వరగా పూర్తి చేయాలని ఆమె సూచించారు. మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులు పంట నమోదు చేసిన వివరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉంటారని అందువల్ల వీఆర్వోలు ,వ్యవసాయ సహాయకులు ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం పాటించకుండా ఖచ్చితమైన సమాచారంతో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేసి ఈ పంట నమోదులో జిల్లాలో కొమరోలు మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని ఆమె కోరారు .ఆ కార్యక్రమంలో కొమరోలు మండల వ్యవసాయ అధికారిని రాజశ్రీ, వ్యవసాయ విస్తరణ అధికారులు పీకౌసర్ ,కే శిరీష, వీఆర్వోలు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన వన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ క్లైయిమ్స్ త్వరితగతిన పూర్తి చేయాలి

### - జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ







**కలెక్టరేట్ ఒంగోలు, సిటిజన్ టైమ్స్, జూలై 11:**

జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ క్లైయిమ్స్ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎన్ హెచ్- 565, ఎన్ హెచ్- 216, ఎన్ హెచ్- 544 డి, ఎన్ హెచ్- 167బి, ఎన్ హెచ్- 765, ఎన్ హెచ్- 544 జి, నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ పురోగతి పై సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, ప్రాజెక్టుల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ, సంబంధిత ప్రాజెక్టు లకు సంబంధించి భూ సేకరణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ల్యాండ్ క్లైయిమ్స్, స్ట్రచర్ క్లైయిమ్స్ క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూ సేకరణ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న అవార్డు లు పాస్ చేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రెవెన్యూ, సంబంధిత ప్రాజెక్టుల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యం మేరకు భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు అండగా నేనున్నా !

### - మరియమ్మ కుటుంబాన్ని దత్తత తీసుకున్న జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గోపాలకృష్ణ



**కలెక్టరేట్ ఒంగోలు, సిటిజన్ టైమ్స్, జూలై 11:**

పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి నేను అండగా ఉంటాను అని ముందుకు వచ్చారు జిల్లా కలెక్టర్ (ఇన్చార్జి)ఆర్. గోపాలకృష్ణ. మీ కుటుంబ సర్వతోముఖాభివృద్ధికి బాసటగా నిలుస్తాను ' అని భరోసా ఇచ్చారు. సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం పేదప్రజలకు, పై స్థాయిలో సంపన్నులుగా ఉన్న 10శాతం ప్రజలు అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పథకం పీ - 4. ప్రభుత్వ ఆలోచన, ముఖ్యమంత్రి ఆశయ సాధనలో భాగంగా వ్యక్తిగతంగా తాను కూడా పేదలకు అండగా నిలుస్తాను అంటూ ముందుకు వచ్చారు గోపాలకృష్ణ ! ఇందులో భాగంగా శుక్రవారం మద్దిపాడు మండలం, మల్లవరం గ్రామంలో ఆయన పర్యటించారు. దళితురాలైన గొల్లపాటి మరియమ్మ కుటుంబాన్ని కలెక్టర్ సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో కూర్చుని ప్రత్యేకంగా వారితో మాట్లాడారు. తన భర్త చనిపోయారని, కుమార్తె , కుమారుడు ఉన్నారని, కూలి పనులు చేసుకునే తమకు సొంత ఇల్లు కూడా లేకపోవడంతో తల్లిదండ్రుల వద్ద ఉంటున్నట్లు మరియమ్మ ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. వారి కుటుంబ పరిస్థితిని, ఆర్థిక స్థితిని అడిగి తెలుసుకున్న కలెక్టర్ వారసత్వంగా వచ్చిన స్థలంలో కట్టుకోవడానికి తక్షణమే ఇల్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన అదనపు సహాయం కూడా చేస్తానని చెప్పారు. జీవనోపాధి కోసం కిరాణా షాపు గానీ, టిఫిన్ షాపు గానీ ఆసక్తి మేరకు మరియమ్మ ఏర్పాటు చేసుకునేటట్లు సహాయం చేస్తానని కలెక్టర్ తెలిపారు. ఆమె కుమార్తెకు క్రాఫ్ట్ వర్క్, టైలరింగ్ లో ఆసక్తి ఉన్నట్లు తెలుసుకున్న కలెక్టర్ ఆ రంగంలోనూ రాణించేలా తోడుగా ఉంటానని చెప్పారు. ఇంటర్మీడియట్లో ఆగిపోయిన కుమార్తెను ఆ కోర్సు పూర్తి చేయించేలా చదివిస్తానన్నారు. కుమారుడు పదో తరగతి చదువుతున్నట్లు మరియమ్మ చెప్పారు. పేదరికం నుంచి కుటుంబం బయటపడేలా అవసరమైన సహాయం చేస్తానని వారికి కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా తొలుత నెల రోజులకు సరిపోయేలా కిరాణా సరుకులు, బియ్యం, కూరగాయలను కలెక్టర్ అందించారు. గ్రామంలో శ్మశాన వాటిక సమస్య ఉన్నదని, మురుగు కాలువలు లేవని స్థానికులు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. శ్మశాన వాటిక సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక తహసిల్దార్ ఆదిలక్ష్మిని ఆయన ఆదేశించారు. దశలవారీగా గ్రామంలో మురుగునీటి కాలువలను తవ్వించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జ్యోతిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, గ్రామ సర్పంచి సుబ్బారెడ్డి, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# భద్రాచలం సీతారాముల సన్నిధిలో బైరెడ్డి, దారపనేని





**పామూరు, సిటిజన్ టైమ్స్, జూలై 11:**

భద్రాచలంలో సీతా సమేతంగా కొలువై ఉన్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో శుక్రవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి లు సీతారాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాచలం దేవస్థానంలో ప్రతి శుక్రవారం ఆ సీతారాముల కు బంగారు తొడుగు ఆభరణాలను అలంకరిస్తారు. శుక్రవారం సీతారాముల దర్శనం సకల సంపదలకు, ఆయురారోగ్యాలకు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులకు అపారమైన నమ్మకమని, అఖండ కోటి బ్రహ్మాండ నాయకుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని బైరెడ్డి, దారపనేని పేర్కొన్నారు. యడవల్లి వెంకట్ రెడ్డి, పత్తిపాటి నాగయ్య సీతారాముల వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

# కిరాతకంగా కల్లు సీసాతో పొడిచి అన్నను చంపిన తమ్ముడు..

**సిటిజన్ టైమ్స్, మెదక్ ,జులై 11:**

మెదక్ జిల్లా కొల్చారం మండలం అమ్సాన్పల్లి గ్రామంలోమానవ సంబంధాలు మంటగలుస్తున్నాయి. ఆర్థిక విషయాలతో అన్నదమ్ములే కొట్టుకొని చస్తున్నారు. ఇలాంటి సంఘటన శుక్రవారం మధ్యాహ్నం కొల్చారం మండలం అమ్సాన్పల్లి కల్లు డిపో వద్ద జరిగింది. సంఘటన జరిగిన సమయంలో ప్రత్యక్ష సాక్షులు తీసిన వీడియో కొల్చారం మండలంలోని పలు గ్రూపులలో వైరల్ గా మారింది. అంసాన్పల్లి వసురం తండా కు చెందిన రామావత్ మంఖ్య (45) ను అతని







సోదరుడు మోహన్కు గ్రామంలోని కళ్ళు డిపో వద్ద మద్యం మత్తులో ట్రాక్టర్ అద్దె డబ్బులు విషయంలో గొడవ జరిగింది. దీంతో మోహన్ కళ్ళు సీసా తో మంఖ్య మెడపై పొడిచి చంపాడు .చనిపోయిన తర్వాత కూడా మంఖ్య తలకు చేతి రుమాలతో ఉరివేసి హిస్టారీతిగా కొట్టిన వీడియో మండలంలో వైరల్ గా మారింది ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

### గంగసాని హుస్సేన్ రెడ్డి.

### వైసిపి మండల అధ్యక్షుడు.

**పామూరు, సిటిజన్ టైమ్స్, జూలై 11:**

బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మధ్యాహ్నం 3 గంటలకు పామూరు మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించే వైయస్ఆర్సీపీ పామూరు మండల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ రేపటి సమావేశానికి ముఖ్య అతిథిగా కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొంటారని ఆయన అన్నారు. కావున ఈ కార్యక్రమానికి మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలన్నారు.. ఈ సమావేశంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్ రెడ్డి, రెక్కల వెంకటేశ్వరరెడ్డి, గుమ్మళ్ల వెంకటేశ్వర్లు, మితికాల బాలకృష్ణ,గాజులపల్లి రాజశేఖర్ రెడ్డి, రాచకొండ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లా దూసుకెళ్తున్న అనిల్!

భోళా శంకర్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి లైనప్ చాలా సాలిడ్ గా ఉంది. ఓ వైపు యంగ్ డైరెక్టర్ వశిష్టతో సోషియో ఫాంటసీ డ్రామాగా విశ్వంభరను చేస్తున్న చిరూ, మరోవైపు టాలీవుడ్ హిట్ మిషన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది వెంకీతో కలిసి సంక్రాంతి కి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ ను అందుకున్న అనిల్, ఇప్పుడు మెగాస్టార్ తో సినిమా చేస్తున్నారు.

అసలే అనిల్ రావిపూడికి మంచి కామెడీ సినిమాలు తీసి




ఆడియన్స్ ను అలరిస్తారని పేరుంది. ఇప్పుడు అతనికి చిరంజీవి లాంటి కామెడీ టైమింగ్ ఉన్న హీరో దొరికితే సినిమా ఏ రేంజ్ లో ఉంటుందో ప్రత్యేకంచి చెప్పనక్కర్లేదు. చిరూ కెరీర్ లో 157వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇప్పటికే అనిల్ రావిపూడి రెండు షెడ్యూల్స్ ను పూర్తి చేశారు. ఇప్పుడు మెగా157కు సంబంధించిన మూడో షెడ్యూల్ కు మేకర్స్ ప్లాన్ చేశారు. అందులో భాగంగానే జులై 8న మెగా157 మూడో షెడ్యూల్ హైదరాబాద్ లో ప్రారంభం కానుంది. హైదరాబాద్ లో కొన్ని రోజుల షూటింగ్ తర్వాత చిత్ర యూనిట్ కేరళకు వెళ్లనుందని తెలుస్తోంది. జులై 22కు మెగా157 మూడో షెడ్యూల్ ను

పూర్తి చేయనున్నారు డైరెక్టర్ అనిల్ రావిపూడి. ఫిల్మ్ మేకింగ్ లో సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ అని పేరున్న అనిల్ రావిపూడి మెగా157ను మరింత స్పీడుగా తెరకెక్కిస్తున్నారు. అలా అని క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీపడటం లేదని తెలుస్తోంది. తన గత సినిమాల కంటే మెరుగ్గా ఈ సినిమాను క్వాలిటీతో తెరకెక్కిస్తున్నారు అనిల్ రావిపూడి. ఈ సినిమాలో నయనతార హీరోయిన్ గా నటిస్తుండగా భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. మెగా157ను సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.



నర్గీస్ ఫక్రీ నలుపు రంగులో కలర్ ఫుల్ కలకలం రేపుతోంది



మీనాక్షి చౌదరి సిల్వర్ డ్రెస్‌లో అదరగొట్టింది

## గిల్‌కు వన్డే కెప్టెన్సీ.. రోహిత్ శర్మను తప్పించడానికి కారణం ఇదే!



భారత క్రికెట్ లో మరో సంచలన మార్పు బీసీసీఐ తీసుకోబోతున్నట్లు సమాచారం. టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభమాన్ గిల్ ను వన్డేల్లో కూడా సారధ్య బాధ్యతలు అప్పజెప్పనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం టీమిండియా వన్డే కెప్టెన్ గా ఉంటున్న రోహిత్ శర్మ స్థానంలో గిల్ కెప్టెన్సీ బాధ్యతలు తీసుకోనున్నాడు. రిపోర్ట్స్ ప్రకారం గిల్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని ఇద్దరు జర్నలిస్టులు పోస్టా పోస్ట్ చేయడం గురువారం (జూలై 10) సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టీమిండియా తదుపరి ఆడబోయే వన్డే సిరీస్ కు గిల్ టీమిండియా వన్డే కెప్టెన్ గా ఎంపికయ్యే అవకాశం ఉంది. టీమిండియా తమ తదుపరి వన్డే సిరీస్ ను అక్టోబర్ లో ఆస్ట్రేలియాపై ఆడనుంది. ఈ సిరీస్ నుంచి గిల్ కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరించనున్నట్టు తెలుస్తుంది. గిల్ భవిష్యత్ కెప్టెన్ గా కితాబులు అందుకుంటున్నాడు. టీ20 ఫార్మాట్ లోనూ ఈ టెస్ట్ కెప్టెన్ కు వైస్ కెప్టెన్సీ ఇవ్వనున్నట్టు సమాచారం. చివరిసారిగా రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమిండియా 2025 ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకుంది. ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్ నుంచి దూరమైన హిట్ మ్యాన్ వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. మూడు ఫార్మాట్ లకు ముగ్గురు కెప్టెన్ లను కొనసాగడం బీసీసీఐ ఆలోచనల్లో లేనట్టు స్పష్టమవుతుంది.

**రోహిత్ తప్పించడానికి కారణం ఇదే!**


రోహిత్ శర్మ ప్రస్తుత వయసు 37 సంవత్సరాలు. 2027 వన్డే వరల్డ్ కప్ వరకు రోహిత్ శర్మ ఆడడం దాదాపుగా ఖాయమైంది. ఫిట్ నెస్ లో హిట్ మ్యాన్ కు సమస్యలు ఉన్నాయి. ఇటీవలే ఐపీఎల్ లో సైతం రోహిత్ ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలోకి దిగాడు. దీంతో పాటు ఇప్పటి నుంచే గిల్ కు కెప్టెన్ గా అవకాశమిస్తే 2027 వరల్డ్ కప్ లోపు అనుభవాన్ని సంపాదించుకుంటాడనే ఆలోచనలో బీసీసీఐ ఉన్నట్టు సమాచారం. భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని గిల్ కు టెస్ట్, వన్డే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

## పంత్ స్థానంలో జురెల్ బ్యాటింగ్ చేయవచ్చా.. ఐసీసీ రూల్స్ ఏం చెబుతున్నాయంటే..?



ఇంగ్లాండ్ తో జరుగుతున్న లార్డ్స్ టెస్టులో టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ గాయపడ్డాడు. తొలి రోజు ఆటలో భాగంగా చేతి వేలికి గాయమైంది. దీంతో పంత్ గాయం కారణంగా గ్రౌండ్ వదిలి వెళ్ళిపోయాడు. బుమ్రా వేసిన 34 ఓవర్ రెండో డెలివరీ పంత్ ఎడమ చేతి వేలికి బలంగా తగిలింది. నొప్పితో విలవిల్లాడడంతో ఫిజియో వచ్చి స్ప్రేను తన చేతి వేలికి చల్లాడు. నొప్పి తగ్గకపోవడంతో పంత్ గ్రౌండ్ వదిలి వెళ్ళిపోయాడు. పంత్ స్థానంలో ధృవ్ జురెల్ వికెట్ కీపింగ్ చేయడానికి వచ్చాడు. రెండో రోజు పంత్ గాయం నుంచి కోలుకోకపోవడంతో వికెట్ కీపింగ్ చేయడానికి జురెల్ బరిలోకి దిగాడు. పంత్ గాయంపై ఎలాంటి అప్ డేట్ లేదు. రెండో రోజు టీమిండియా బ్యాటింగ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. పంత్ బ్యాటింగ్ ఆడకపోతే పరిస్థితి ఏంటి అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ పంత్ బ్యాటింగ్ చేయలేకపోతే అతని స్థానంలో వికెట్ కీపింగ్ చేస్తున్న ధృవ్ జురెల్ బ్యాటింగ్ చేయవచ్చా అనే ప్రశ్న ఎదురవుతుంది. ఐసీసీ రూల్స్ ప్రకారం పంత్ బ్యాటింగ్ చేయడానికి రాలేకపోతే అతని స్థానంలో జురెల్ బ్యాటింగ్ చేసే అవకాశం లేదు. ఐసీసీ ప్రస్తుత టెస్ట్ రూల్స్ ప్రకారం, ఒక ఆటగాడు కంకషన్ కు గురైనప్పుడు మాత్రమే ప్రత్యామ్నాయం ఆటగాడిని భర్తీ చేయగలడు. పంత్ గాయం అతని చేతికి సంబంధించింది. తలకు సంబంధించినది కాదు. కాబట్టి జురెల్ ఫీల్డింగ్ ప్రత్యామ్నాయం మాత్రమే. అతను కీపింగ్ చేయడానికి మాత్రమే ఉంటుంది. బ్యాటింగ్ చేయడానికి అర్హత లేదు. ఒకవేళ ఈ మ్యాచ్ లో పంత్ బ్యాటింగ్ కు రాకపోతే టీమిండియాపై ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం కనిపిస్తుంది. సూపర్ ఫామ్ లో ఉన్న పంత్ త్వరగా కోలుకోని బ్యాటింగ్ కు రావాలని టీమిండియా ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. తొలి టెస్టులో రెండు సెంచరీలు కొట్టి అదరగొట్టిన పంత్ రెండో రెండో ఇన్నింగ్స్ లో హాఫ్ సెంచరీ చేసి రాణించాడు.

## దమ్ముంటే తిరుగు.. సెంచరీకి ముందు రూట్‌ను భయపెట్టిన జడేజా



టీమిండియాతో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లాండ్ తొలి రోజును అద్భుతంగా ముగించింది. లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ లో రూట్ అజేయంగా 99 పరుగులు చేసి ఇంగ్లాండ్ ను పటిష్ట స్థితిలో ఉంచాడు. టీమిండియా బౌలర్లను సమర్థవంతంగా అడ్డుకున్న రూట్.. 191 బంతుల్లో 9 ఫోర్లతో 99 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. తొలి రోజు ఆట ముగుస్తుందనుకున్న సమయంలో రూట్ సెంచరీ చేసే అవకాశం ఉన్నప్పటికీ.. జడేజా కారణంగా 99 పరుగుల వద్ద ఆగిపోయాడు. సరదాగా జడేజా చేసిన ఈ పని సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. తొలి రోజు ఆటలో భాగంగా ఆకాష్ దీప్ తన చివరి ఓవర్ వేశాడు. ఈ ఓవర్ కు ముందు రూట్ 96 తో క్రీజ్ లో ఉన్నాడు. రెండో బంతికీ రెండు పరుగులు తీసుకున్న రూట్ 98 పరుగులకు చేరుకున్నాడు. నాలుగో బంతికి థర్డ్ మ్యాన్ వైపు కొట్టి సింగిల్ పూర్తి చేసుకున్నాడు. రెండో పరుగు తీద్దామా.. వద్దా అనే ఆలోచనలో ఉన్నాడు. ఈ సమయంలో జడేజా బంతిని కింద పడేసి రూట్ వైపుగా చూస్తూ రన్ తిరుగు అని సైగలు చేశాడు. రూట్ తిరగాలనుకున్నప్పటికీ రిస్క్ ఎందుకు అని ఆగిపోయాడు. చివరి రెండు బంతులను స్టోక్స్ డిఫెన్స్ ఆడడంతో పరుగులేమీ రాలేదు. జడేజా చేసిన ఈ చిలిపి పనితో రూట్ తొలి రోజు 99 పరుగుల వద్ద నాటౌట్ గా మిగిలిపోయాడు.తొలి రోజు జరిగిన మ్యాచ్ విషయానికి వస్తే గురువారం మొదలైన మూడో టెస్ట్‌లో ఇంగ్లండ్‌కు శుభారంభం లభించింది. జో రూట్ (191 బాల్స్‌లో 9 ఫోర్లతో 99 బ్యాటింగ్), ఒలీ పోప్ (44) రాణించడంతో.. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 83 ఓవర్లలో 251/4 స్కోరు చేసింది. రూట్‌తో పాటు బెన్ స్టోక్స్ (39 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. నితీశ్ రెడ్డి రెండు వికెట్లు తీశాడు. బుమ్రా, జడేజాలకు తలో వికెట్ దక్కింది.

CITIZENS TIMES TELUGU DAILY Printed, Published and Owned by M.S.R.PATNAIK, D.NO.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony, isakhapatnam-530016, Printing at Padmaja Printing Press, D.No.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony, Visakhapatnam-530016, Andhra Published D.No.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony, Visakhapatnam-530016, Chief Editor SANDEEP KUMAR, Cell No: 99664 47776 RNI No: APTEL 28868/2009